# శ్రీశైల మల్లన్నకు.. సోమవారం సేవలు





**శ్రీశైలంప్రాజెక్టు,మే05,ప్రభాతవార్త**

శ్రీశైలక్షేత్రంలో భ్రమరాంబ,మల్లికార్జున స్వామివార్లకు సోమవారంసేవలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.రాత్రి ఉభయదేవాలయ ప్రాంగణంలోని పురాతన మండపంలో స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులకు సహస్రదీపార్చన జరిపారు. ముందుగా ఉత్సవరులకు ప్రత్యేక అర్చనలు,హారతి పూజలు జరిపి తదుపరి వెయ్యి దీపాలు వెలిగించి దీపార్చన నిర్వహించారు.అనంతరం ఉభమదేవాలయ ప్రాంగణంలో స్వామి అమ్మవార్లకు వెండిరథోత్సవ సేవ జరిపారు.మల్లన్నకు అత్యంత ప్రీతికరమైన రోజుగా భావించే సోమవారం స్వామి అమ్మవార్లకు శాస్త్రబద్ధంగా దీపార్చన,వెండిరథసేవలు నిర్వ హించడం అనవాయితి.ఈకార్యక్రమంలో దేవస్థానం అధి కారులు, అర్చకస్వాములు, వేద, అగమ పండింతులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయం

**: 4 కోట్ల తో అభివృద్ధి పనులకు శ్రీకారం ఎమ్మెల్యే డాక్టర్ పి వి పార్థసారథి**



**ఆదోని రూరల్ మే 5 ప్రభాతవార్త:**

దేశానికి వెన్నెముక గ్రామాలేని గ్రామాల అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందినట్లు అని అందుకోసమే కూటమి ప్రభుత్వం గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి అన్నారు సోమవారం ఆదోని మండల పరిధిలోని పెద్ద పెండేకల్ గ్రామము నుండి సుమారుగా 4 కిలో మీటర్ల మేర 4 కోట్ల నిధులతో నూతన బిటి రోడ్డు అభివృద్ధి పనులను భూమి పూజ చేసి ప్రారంభించిన ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి టిడిపి ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి మాట్లాడుతూ రోడ్డు వేయటం ద్వారా 4,5 గ్రామాల ప్రజలకు నేరుగా కర్నూలు జిల్లా కేంద్రానికి వెళ్లే సదుపాయం ఏర్పాటు అవుతుంది. ఈ రోడ్డు మీద వెళ్తే కర్నూలు దూరం కాస్త తగ్గి ప్రజలకు ఉపయోగకారంగా ఉంటుందని తెలియజేసారు.ఆదోని పట్టణాన్ని అభివృద్ధి చేయడం ఎంత ముఖ్యమో గ్రామాల్లో కూడా అదే మాదిరిగా అభివృద్ధిని చేయడం అనేది చాలా ముఖ్యమని ఆ పని మీదే మా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలియజేశారు. రాష్ట్ర ఆర్థిక స్థితిగతులు సరిగా లేనప్పటికీ ఏదో ఒక పథకం ద్వారా ఆదోనికి నిధులు తెచ్చి కచ్చితంగా ఆదోని పట్టణాన్ని ఆదోని మండలాన్ని అభివృద్ధి చేసి ఆదోని నియోజకవర్గానికి అంకితం చేస్తామని ఎమ్మెల్యే పార్థసారథి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ భూపాల్ చౌదరి తదితరులు పాల్గొన్నారు

# పిజిఆర్ఎస్ దరఖాస్తులను గడువులోగా పరిష్కరించండి

**- లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలి: జిల్లా కలెక్టర్**

**కర్నూలు, మే 05, ప్రభాతవార్త. :** పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.. పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని, అదే విధంగా రీఓపెన్ అయిన అర్జీలపై కూడా ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతతో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు..అలాగే గడువు లోపు అర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..పిజిఆర్ఎస్ కి సంబంధించి వచ్చిన అర్జీలు సక్రమంగా పరిష్కారం అయ్యాయా లేదా అని ఆయా శాఖల జిల్లా అధికారులు ఆడిట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి పెండింగ్ లో ఉన్న అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 26, కర్నూలు ఆర్డీఓ వద్ద 25, పత్తికొండ ఆర్డీఓ వద్ద 7, సర్వే ఏడి వద్ద 2, అటవీశాఖ, పంచాయతీ రాజ్, సివిల్ సప్లైస్, మత్స్య శాఖ కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ వద్ద 1 అర్జీ చొప్పున పెండింగ్ లో ఉన్నాయన్నారు.. సిఎంఓ గ్రీవెన్స్ లు



పెండింగ్ ఉండకూడదని, ఎప్పటికపుడు పరిష్కారం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు కార్లు ఢీ

**- నలుగురికి గాయాలు**

**చాగలమర్రి, మే 5, ప్రభాతవార్త**



మండలంలోని నగళ్ల పాడు గ్రామస మీపంలో సోమవారం 40వ జాతీయరహదారిపై హైదరా బాదు నుంచి కడపకు వెళ్తున్న కారు ప్రమాద వశాత్తూ డీవైడరును ఢీకొని రహదారికి అటువైపు వెళ్తున్న మరో కారును ఢీకొంది. ఈ ప్రమాదంలో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. హైదరాబాద్ నుంచి కడపకు ఆరుగురు కుటుంబ సభ్యులతో కారులో వెళ్తుండగా నగళ్లపాడు గ్రామ సమీపంలో డివైడరును ఢీకొని అటువైపు రహ దారిలో కర్నూలుకు వెళ్తున్న మరో కారును ఢీకొంది. ఈ ప్రమాదంలో అచ్యుతరెడ్డి, శ్రీకాంత్, సరిత, వీరేంద్ర, తేజస్వినిలు తీవ్రంగా గాయపడగా టోల్‌ప్లాజా అంబులెన్సులో ఆళ్లగడ్డ వైద్యశాలకు తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# ఇల్లూరుకొత్తపేట రాళ్లకొత్తూరులో ఓవర్‌హెడ్ ట్యాంకులను ప్రారంభించిన మంత్రి బీసీ

**బనగానపల్లెరూరల్, మే5, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీటిని అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి తెలిపారు. సోమవారం బనగానపల్లె మండలంలోని ఇల్లూరుకొత్తపేట, రాళ్లకొత్తూరు గ్రామాల్లో నిర్మించిన ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంకులను స్థానిక ప్రజలతో కలిసి మంత్రి బీసీ జనార్దనరెడ్డి ప్రారంభించారు.ఈమేరకు ఆయా గ్రామాలకు విచ్చేసిన మంత్రికి స్థానిక నాయకులు, గ్రామాల ప్రజలు ఘనస్వాగతం పలికారు



**ఇల్లూరుకొత్తపేటలో రూ.35.60లక్షలతో ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణం :** ఇల్లూరుకొత్తపేట గ్రామంలో ప్రజల తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని జల్‌జీవన్ మిషన్ కింద రూ.35.60లక్షల నిధులతో 60వేల లీటర్ల సామర్థ్యంతో ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మించడం జరిగిందని మంత్రి తెలిపారు. స్థానిక బండారువీధి, మాతమ్మ గుడి వీధికి సంబంధించిన కొంత మంది మహిళలు తమ ప్రాంతంలో ఉన్న వాటర్ పైపులు పగిలిపోయి ఉన్నాయని గడిచిన ఐదు సంవత్సరాలుగా నీళ్లు సక్రమంగా రాకపోవడంతో ఇబ్బందిపడుతున్నామని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సమస్యను త్వరితగతిన పరిశీలించి తాగునీటికి ఎటువంటి ఇబ్బందిలేకుండా చూడాలని పంచాయతీరాజ్‌శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. అనంతరం ఇల్లూరుకొత్తపేటలోని స్థానిక ఆంజనేయస్వామి ఆలయానికి వెళ్లి మంత్రి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**రాళ్లకొత్తూరులో రూ.31.50లక్షలతో ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణం :** రాళ్లకొత్తూరు గ్రామ పరిధిలో రూ.31.50లక్షల నిధులతో 40వేల లీటర్ల సామర్థ్యంతో ఓవర్‌హెడ్ ట్యాంకును నిర్మించారు. ఈ సందర్భంగా రాళ్లకొత్తూరు తండా గ్రామ ప్రజలు సైతం తమకు తాగునీరు సక్రమంగా సరఫరా కావడంలేదని మంత్రి దృష్టికి తీసుకురాగా త్వరితగతిన ఆయా సమస్యలను పరిష్కరించి తాగునీటికి ప్రజలు ఇబ్బంది పడే పరిస్థితి ఉత్పన్నం కాకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రజలు పడుతున్న తాగునీటి వంటి క్షేత్రస్థాయి సమస్యలపై అధికారులు వేగంగా స్పందించి సమన్వయం చేసుకుని బాధ్యతాయుతంగా పనిచేయాలని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో ఎక్కడా తాగునీటి సమస్య వచ్చినా సత్వరమే వాటిని పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు. అలాగే రాళ్లకొత్తూరుతండా గ్రామ ప్రజలు తమకు కమ్యూనిటీహాల్ కావాలంటూ మంత్రి దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించిన మంత్రి ఐటీడీఏ కింద ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశైలం కాంట్రాక్టు ఏఈ విధుల నుండి తొలగింపు..!

**: నాణ్యత తీలోధాకాలపై ఆరా.. ఇంజనీరుపై వేటు..!**

**శ్రీశైలంప్రాజెక్టు,మే05, ప్రభాతవార్త**



మల్లన్న చెంత నాణ్యతకు తూట్లు పోడుస్తూ భక్తుల సౌకర్యార్థం కొనుగోలు చేసిన సామాగ్రి కొనుగోళ్లల్లో ఆరా తీస్తే శ్రీశైలం ఇంజీనీరింగు విభాగంకు చెందిన ఓ కాంట్రాక్టు ఏఈని విధుల నుండి తొలగిస్తు దేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాసరావు ఉత్తర్వులను జారి చేసినట్లు విశ్వసనీయ సమాచారం.కంచే చేను మొస్తుందన్న చందంలా సామాగ్రి సరఫరా చేసిన గుత్తేదారుని లోపమా...?నాణ్యతలేని సామాగ్రిని స్వాదీనం చేసుకున్న కాంట్రాక్టు ఇంజనీరు లోపమా...?అనేది చూస్తే క్షేత్ర ఉన్నతాదికారి తనీఖీల్లో గుట్టురట్టుఅయినట్లు గుసుగుసలు వినబడుచున్నాయి.నాణ్యతకు తిలోదాకాలు ఇచ్చిన సామాగ్రికి సంబందించి బిల్లు చెల్లింపులకు సిద్ధం చేసినట్లు విశ్వసనీయ సమాచారం. మల్లన్న చెంత నాణ్యతలకు తిలోధాకాలు ఇచ్చిన మమ్మల్ని అడిగేవారేవరు...? అన్న దీమా గుత్తేదారునికి ఉందా..?లేక నాణ్యత ప్రమాణాలను పాటించాల్సిన ఇంజనీరు దీమానా..? అనేది తెలియారావాల్సి ఉంది. చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించాలి స్సిన ఇంజనీరే బాధ్యత మరిచి వ్యవహరించడం ఏమిటన్న ప్రశ్నలు క్షేత్రంలో వినబడుచున్నాయి.క్షేత్రా ఉన్నతాధికారి పరిశీలనలో వెలుగు చూసినవి ఇవైతే వెలుగు చూడనవి ఇంకెన్ని ఉన్నాయా..? అన్న చర్చ ఇంజనీరింగు ఉద్యోగుల్లో గుప్పుమంటున్నాయి. విధుల నుండి తొలగించిన ఇంజనీరు గతంలో చేసిన పనులపై కూడా క్షేత్రస్థాయిలో ఆరా తీస్తే మరిన్ని నిజాలు వెలుగు చూస్తాయన్నా ఆరోపణలు కూడా వెలువేత్తుతున్నాయి. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సమయంలో భక్తుల సౌకర్యార్థం విమాశ్రాయాల్లో ఉపయేగించే కుర్చిలు కొనుగోలు చేయడంతో వాటిని క్యూ కాంప్లేక్స్ లోని వెయిటింగ్ హాల్‌లో పాడైన స్థితిలో ఉండడంను క్షేత్ర పాలనాధికారి గమనించినట్లు తెలిసింది. తక్కువ సమయంలో పాడైయిపోయిన కుర్చిలు ప్రస్తుత స్థితి కొనుగోలు చేసిన కుర్చిలు నాణ్యతపై పలు సందేహాలు వెలుగు చూసినట్లు బయటకు పొక్కుతుంది. ఈ తనీఖీల్లో జరిగిన లోపాలను గుర్తించిన క్షేత్రపాలనాధికారి క్రమ శిక్షణ చర్యల క్రింద ఏఈపై చర్యలకు ఉపక్రమించినట్లు తెలిసింది. అదే విధంగా కుర్చిల కొనుగోళ్లలో నాణ్యతను పర్యవేక్షించడంలో ఇన్‌చార్జ్ డిఈఈ విఫలమయ్యారని మరియు కొనుగోళ్లలో స్పష్టమైన ఆదేశాలను ఉల్లగించారని షోకాజ్ నోటిసును కూడా జారి చేసినట్లు జరిగిన విషయంపై వివరణ ఇవ్వాలని ఆదేశాలు జారి చేసినట్లు తెలిసింది.ఈక్రమంలోనే మల్లన్న సోమ్ముకు జవాబుదారిగా ఉండాలి స్సినా అధికారే విధుల్లో నిర్లక్ష్యధోరనితో వ్యవహరించడం అన్నది క్షేత్రపాలనాధికారి తనీఖీల్లో బయటపడింది.

**ఈఓ వివరణ:** కాంట్రాక్టు ఏఈ తొలగింపుపై ప్రభాతవార్త శ్రీశైల దేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాసరావును చరవాణీ ద్వారా వివరణ కొరగా పర్యవేక్షణ చేస్తున్నప్పుడు లోపాలు ఉంటాయి లోపాలు ఉన్నప్పుడు తప్పనిసరిగా చర్యలు కూడా ఉంటాయని తెలిపారు.బాధ్యత రహితంగా వ్యవహరించినప్పుడు చర్యలు కూడా ఉండలన్నారు.

# రెవెన్యూ ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించండి : జిల్లా కలెక్టరు

**నంద్యాల, మే 5, ప్రభాతవార్త ప్రతినిధి :**

ప్రజాసమస్యల పరిష్కారవేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులలో రెవెన్యూశాఖకు సంబంధించినవి అత్యధికంగా ఉన్నాయని, వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించేందుకు ఆర్డీ ఓలు, తహశీల్దార్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు విష్ణుచరణ్, డిఆర్ఓ రామునాయక్, స్పెషల్‌డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ అర్జీదారుల



ఫిర్యాదులను సరిగ్గా రెడ్రస్ చేయని కారణంగా 77 దరఖాస్తులు రీ ఓపెన్ అయ్యాయని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందులో 25రెవెన్యూ, 11సర్వేశాఖకు సంబంధించినవి ఉన్నాయన్నారు. ప్రతిరోజు టెలికాన్ఫరెన్స్ తీసుకుని క్లియర్ చేసేలా చర్యలు తీసుకోవాలని డిఆర్ఓను కలెక్టరు ఆదేశించారు. పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంపై అర్జీదారుల అభిప్రాయసేకరణకు సంబంధించి నాలుగుసచివాలయాలు ఇంతవరకు అభిప్రాయసేకరణ ప్రారంభించకపోవడానికి గల కారణాలు ఏమిటని కలెక్టర్ డిఎల్‌డి ఓ, డిప్యూటీ సి ఇ ఓను ప్రశ్నిస్తూ అభిప్రాయసేకరణ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయ సర్వేలలో పెండింగ్‌లో ఉన్న 102 మిస్సింగ్ ఎంప్లాయిస్ డేటా, సిటిజన్ ఈకెవైసి 1.20లక్షలు, 996మంది వర్క్ ఫ్రం హోండేటా, చిల్డ్రన్ విత్‌అవుట్ ఆధార్ 5554, మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ 72వేలు పెండింగ్‌లో ఉన్నాయని, వీటన్నింటిని త్వరితగతిన సర్వే పూర్తిచేసేలా సంబంధిత అధికారులను కలెక్టరు ఆదేశించారు. పిజిఆర్ఎస్ ద్వారా నూనెపల్లెకు చెందిన మహిళ భర్త ప్రమాదంలో మృతిచెందిన వితంతు పెన్షన్ మంజూరు కాలేదని కలెక్టరుకు దరఖాస్తు చేసుకున్నారు. ఆత్మకూరు నల్లకాలువకు చెందిన రాజేంద్రప్రసాద్ తన పొలం సమస్యను పరిష్కరించాలని విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 207 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టరుకు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్ని వితిన్ఎస్ఏలోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టరు ఆదేశాలు జారీ చేశారు.

# రాయలసీమ ముఖద్వారం రోడ్లపై.. కూటమి ప్రభుత్వం సీతకన్ను

- 4 రాష్ట్రాలకు వెళ్లే రోడ్డుపై .. చిన్నచూపు ఎందుకు ..?
- కలగా .. మారిన కర్నూలు - బళ్లారి 4 లైన్ల రహదారి
- డబల్ రోడ్డుకు తక్కువ .. సింగిల్ రోడ్డుకు ఎక్కువ ..!
- ప్రాణాంతకంగా మారిన కోడుమూరు రహదారికి మోక్షం లేదా ..!

**కోడుమూరు,మే 5, ప్రభాతవార్త ః**

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలల్లోని రోడ్లకు మహర్దశ కల్పిస్తున్న కూటమి ప్రభుత్వానికి రాయలసీమకు ముఖద్వారమైన కర్నూలు ప్రాంతంలోని రోడ్లపై సీతకన్ను వేసిందని ఇక్కడి ప్రజలు పెదవిరుస్తున్నారు. వేసిన రోడ్లకే రోడ్లు వేస్తున్న మార్గాలకు నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే మార్గాలకు ప్రయాణం మరింత సుఖమయంగా మారేందుకు ఆరు లైన్ల రహదారులు వేస్తూ వాటి రూపు రేఖలను మార్చేస్తున్నారు. ఇలాంటి రూపు రేఖలకు నోచుకోని రహదారుల మూలంగా ప్రజల ప్రాణాలకు రక్షణల్లేకుండా పోతున్నాయి. దీంతో పాలక ప్రభుత్వాలు కర్నూలు నుంచి కోడుమూరు మీదుగా బళ్లారికి వెళ్లే రహదారికి ఎన్నడూ .. మోక్షం లభిస్తుందోనని ఈ ప్రాంత ప్రజలంతా పాలించే పాలక ప్రభుత్వాల వైపు ఎదురుచూస్తూ కాలం గడుపుతూవస్తున్నారు. కర్నూలు నుంచి బళ్లారికి వెళ్లే రహదారి కేవలం 165 కి.లో మీటర్ల దూరం ఉన్న ప్రాంతానికి రూ. 200 కోట్లతో నాలుగు లైన్ల రహదారి మార్గంకు అవసరమని .. ఈ కాస్తంత నిధులను కేంద్ర,రాష్ట్రాల ప్రభుత్వాల నుంచి విడుదల చేయించుకోలేని పరిస్థితి నెలకొనడం శోచనీయం. అంతే గాక ప్రతి ఏటా రాష్ట్రాభివృద్ధికై నిర్వహించే అసెంబ్లీ సమావేశాలల్లో బడ్జెట్‌పై నిధుల కేటాయింపులల్లో రహదారి విస్తరణకై ఈ రోడ్డు మార్గాన ఉంటే ప్రజాప్రతినిధులు చర్చకు తీసుకురాక పోవడం గమనార్హం. ఇలా ప్రతి ఐదేళ్లకోసారి సారి ప్రభుత్వాలు మారినా పాలకులు మారుతున్నా ఇక్కడి ప్రజలకు చిరకాల వాంచగా మారిన నాలుగు రోడ్ల విస్తరణా రహదారి కలగా మిగిలి పోయే పరిస్థితులు ఏర్పడ్డాయనే చెప్పవచ్చు. ఇది ఇలా ఉండగా కేంద్రంలో మూడు పర్యాయాలుగా బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వానికి కర్నూలు నుంచి బళ్లారికి వెళ్లే రహదారికి అనువైన రోడ్డు నిర్మాణాలు చేపట్టడంలో ఘోరంగా విఫలమైందని విపక్షాలు,ఆయా గ్రామాల ప్రజలు,స్వచ్ఛంద సంస్థలు,ప్రజా సంఘాలే గాక ఈ ఇరుకైన రోడ్ల వల్ల ప్రాణాలు కొల్పోయిన బాదిత కుటుంబాల ప్రజలంతా ప్రభుత్వాల వైఖరిని తీవ్ర స్థాయిలో ఎండగట్టుతున్నారు.

**4 రాష్ట్రాలకు కలిపే రహదారిపై చిన్న చూపెందుకు ..?** ః కర్నూలు నుంచి కోడుమూరు మీదుగా వెళ్లే ప్రధాన రహదారి మార్గం నుంచి కర్ణాటక, మహారాష్ట్ర, గోవా, కేరళ ప్రాంతాలకు వెళ్లేందుకు ఈ రహదారే కీలకంగా మారింది. ఇంతటి ప్రాధాన్యత ఉన్న ఈ రహదారి మార్గాన్ని అభివృద్ధి పర్చకపోవడం శోచనీయం. రాష్ట్రంలోని నలుదిక్కులున్న రహదారులకు రోడ్డు విస్తరణలు జరుగుతున్నా .. ఏళ్ల తరపడి నుంచి ప్రాణాంతకంగా మారిన రహదారి మార్గాన్నికి మాత్రం కర్నూలు జిల్లాకు ప్రాతినిత్యం వహిస్తున్న జిల్లా ఇంచార్జి మంత్రి,ప్రజాప్రతినిధులతో పాటు పార్లమెంట్ సభ్యులతో సైతం రోడ్డు విస్తరణ పనులపై మెతకవైఖరి అవలంభించడంపై ప్రజలు విమర్శనాస్త్రాలు సందిస్తున్నారు.

**డబుల్ రోడ్డుకు ఎక్కువ .. సింగిల్ రోడ్డుకు తక్కువగా మారిన రహదారి ః** కోడుమూరు నుంచి కర్నూలుకు వెళ్లే ప్రధాన రహదారి మార్గం డబుల్ రోడ్డుకు ఎక్కువ .. సింగిల్ రోడ్డుకు తక్కువగా మారిందని చెప్పాలి. స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్ల కాలం అవుతున్నా ఈ రహదారి మార్గం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఇరుకు రోడ్డు రహదారుల మధ్యే గమ్య స్థానాలను సాగిస్తున్నా విస్తరణ పనులకు నోచుకోలేదు. కాగా ఈ రహదారికి అప్పుడప్పుడూ అతుకులు వేసుకోవడం తప్ప మారుతున్న కాలానికి అనుగుణంగా రోడ్డు విస్తరణలు జరగక పోవడం విచాకరం. ఈ నిర్మాణాలు చేపట్టాలని స్థానిక ప్రజా సంఘాలు అనేక



సార్లు ఆందోళనలు సాగించినా పట్టించుకునే నాథుడే కరువయ్యారు.

**ప్రాణాంతకంగా మారిన కోడుమూరు ప్రధాన రహదారికి మోక్షం లేదా ..?** దిన దిన గండంలా మారిన కోడుమూరు కర్నూలు రహదారికి మోక్షం లేదా అని ఈ ప్రాంత ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రాయలసీమ ప్రాంతంలాల్లోని వెనుక బడిన ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని నేతలు శుష్కవాగ్ధానాలు చేయడం తప్ప ఆచరణలో తమ ప్రాంతాలను అభివృద్ధి చేయలేక పోయినా .. కనీసం రోడ్డు మార్గాలను పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. రాయలసీమకు వెనుకబడిన ప్రాంతమైన కర్నూలు జిల్లాలో రహదారులే గాక అభివృద్ధికి ఆమడదూరంలో ఉందని కూడా ఇక్కడి వారంతా పాలకవర్గాల పనితీరును తీవ్ర స్థాయిలో ఎండగట్టడం కొసమెరుపు.



## అర్ధరాత్రి.. కడుపునొప్పి..!

**: గుట్టు చప్పుడు కాకుండా ఆసుపత్రి కి తరలించిన సిబ్బంది..**
**: హుటాహుటిన ఇంటికి తీసుకెళ్లిన తల్లిదండ్రులు**
**: కనిపించని మగ శిశువు.. !**

**నంద్యాల మే 5,ప్రభాతవార్త ప్రతినిధి :**



నంద్యాల పట్టణంలోని సంక్షేమ హాస్టల్లో డిగ్రీ మొదటి సంవత్సరము చదువుతున్న ఓ బాలిక మగ శిశువుకు జన్మనిచ్చింది.. వివరాల్లోకి వెళితే నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి సంబంధించిన సంక్షేమ హాస్టల్ నడుస్తోంది. అయితే అందులో బాలికలు మాత్రమే ఉంటారు.. అయితే గత రెండు రోజుల క్రితం మొదటి సంవత్సరం డిగ్రీ చదువుతున్న బాలికకు అర్ధరాత్రి తీవ్ర కడుపునొప్పి రావడం జరిగింది.. దీంతో సంక్షేమ హాస్టల్ సిబ్బంది హుటాహుటిన బాలికను బొమ్మల సత్రం ఏరియాలో ఉన్న ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ బాలికకు పరీక్షలు చేసి ఏడు నెలల గర్భవతిగా నిర్ధారించారు. దీనికి తోడు కడుపునొప్పి రావడంతో బాలికను వెంటనే ఆపరేషన్ చేయాలని డాక్టరు చెప్పారు.. అలా చేయకపోతే బాలిక ప్రాణాలకే ప్రమాదం అని చెప్పడంతో ఆపరేషన్ చేయగా మగ శిశువుకు జన్మనిచ్చింది అన్నట్లు సమాచారం. అయితే బేబీ మాత్రం కనిపించలేదని సమాచారం. తల్లిదండ్రులకు విషయం తెలుపగా వారు వచ్చి బాలికను తీసుకెళ్లినట్లు సమాచారం. వారు వెళ్లే టప్పుడు శిశువుని తీసుకెళ్లార లేక ఎక్కడో పారవేసి వెళ్లారా అనేది ప్రశ్నార్థకం.. ఒక సంక్షేమ వసతి గృహం డిగ్రీ చదువుతున్న విద్యార్థి ఏడు నెలల గర్భం దాల్చిన కూడా వారికి కనిపించలేదా..! అక్కడ వసతి గృహానికి సంరక్షణ అధికారి ఉన్నారా ఊరకున్నారా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. దీనితో అధికారులు ఎవరూ నోరు మెదపడం లేదు.

# నిబంధనలకు విరుద్ధంగా మద్యం దుకాణం ఏర్పాటు..

## - పాఠశాలకు సమీపంలో మద్యం దుకాణం ఏర్పాటుతో విద్యార్థులు, ప్రజలు ఇబ్బందులు

**దేవనకొండ, మే05, ప్రభాతవార్త;** మండలంలోని తెర్నెకల్ గ్రామంలో మద్యం దుకాణం నిబంధనలకు విరుద్ధంగా నిర్వాహకులు నడుపుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామంలో నిర్వహిస్తున్న మద్యం దుకాణాన్ని జిల్లా పరిషత్ హైస్కూల్, ప్రభుత్వ బాలుర వసతి గృహం సమీపంలో నూతనంగా ఏర్పాటు చేశారు. వచ్చే జూన్ నెలలో పాఠశాలలు ప్రారంభమైనప్పుడు విద్యార్థులకు మద్యం ప్రియులతో కొంత ఇబ్బంది ఏర్పడే పరిస్థితి ఉంటుందని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. మద్యం దుకాణం దేవాలయాలకు, పాఠశాలలకు వంద మీటర్ల దూరంలో ఉండాలని నిబంధన ఉంది. అయితే కొత్తగా ఏర్పాటు చేసిన మద్యం దుకాణం నిబంధనల పరిధిలో లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మద్యం దుకాణం పాఠశాలకు దగ్గరలో ఉండడం వల్ల రాత్రివేళలో పాఠశాల ఆవరణం మద్యం ప్రియులకు నిలయంగా మారే పరిస్థితి ఉందని, దీంతో మద్యం సీసాలు పడి విద్యార్థులకు అసౌకర్యం కలిగించేవిధంగా ఉంటుందని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి పాఠశాల ప్రభుత్వ బాలుర వసతిగృహం సమీపంలో లేకుండా దూరంగా మద్యం దుకాణం ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయంపై సంబంధిత ఎక్సైజ్ సీఐ విశ్వేశ్వరరావును వివరణ కోరగా, ప్రభుత్వ నిబంధనల మేరకే పాఠశాలకు, వసతి గృహానికి వంద మీటర్ల దూరంలో ఉందని తెలిపారు.

## యాగంటి శ్రీ ఉమామహేశ్వర్లకు వైభవంగా పల్లకి మహోత్సవం



**బనగానపల్లె, మే5, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయం నందు సోమవారం సందర్భంగా వైభవంగా పల్లకి మహోత్సవం నిర్వహించారు. ఈ మేరకు ప్రదోషకాల ప్రత్యేక పూజల అనంతరం శ్రీ స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను అందంగా అలంకరించి పల్లకి నందు కూర్చుండజేసి నందిమండపంలో వేంచేపుచేసి ప్రత్యేక పూజల అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు ఆలయ ప్రాంగణంలో శాస్త్రోక్తంగా మరియు వైభవోపేతంగా పల్లకి మహోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి బి.చంద్రుడు, పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి, యాగంటిపల్లె ఉపసర్పంచ్ బండి మౌలీశ్వరరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణ శర్మ, లోకనాథ్ శర్మ, దేవేం ద్ర శర్మ, రాఘవేంద్ర శర్మ, ఆలయ సిబ్బంది ప్రసాద్, రమేష్‌బాబు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగుల సమస్య పరిష్కారం కోసం తహసీల్దార్‌కు వినతిపత్రం

**బనగానపల్లె, మే5, ప్రభాతవార్త:** తమ సమస్యల పరిష్కారం కొరకు గత కొంత కాలంగా నిరసనలు తెలియజేసినా ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు డిపో కార్యదర్శి శ్రీనివాసులు, ప్రెసిడెంట్ జంబులయ్య, యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో ఆర్టీసీ ఉద్యోగులు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సోమవారం తహసీల్దార్ బత్తుల నారాయణరెడ్డికి సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆర్టీసీ ఉదో ్యగులు సమస్యల కొరకు విడతల వారిగా నిరసనలు తెలియజేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా సోమవారం తహసీల్దార్‌కు మేం చేసిన నిరసనల డిమాండ్లను వినతిపత్రంగా సమర్పించి మా సమస్యల పరిష్కారం కొరకు చొరవ చూపాలని కోరడమైంది. ఈ కార ్యక్రమంలో గఫార్, ఎల్లయ్య, ప్రహ్లాద, పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## మే 7న ఉచిత కంటి వైద్య శిబిరం

**అవుకు, మే5, ప్రభాతవార్త:** అవుకు పట్టణంలోని ఆంజనేయస్వామి గుడి ఆవరణంలో ఈనెల 7వ తేదిన ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు సోమవారం తెలియజేశారు. శస్త్రచికిత్స అవసరమైన వారికి ప్రతే ్యక బస్సులో కడపకు తీసుకువెళ్లి ఆరోగ ్యశ్రీ పథకం కింద ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహిస్తామన్నారు. చికిత్స పూర్తయిన అనంతరం తిరిగి అవుకు పట్టణానికి తీసుకువస్తామని తెలియజేశారు.

## గ్రామాల్లోని రైతుల వివరాలు సేకరించాలి



**మంత్రాలయం, మే 5, ప్రభాతవార్త:** ప్రభుత్వం త్వరలోనే రైతులకు అన్నదాత సుఖీభవ పేరుతో సంక్షేమ పథకాన్ని అమలు చేస్తున్నందున మండలంలోని ఆయా గ్రామాల విఏఏలు, ఎంపిఈఓలు ప్రతిరైతు వివరాలను సేకరించాలని మండల వ్యవసాయాధికారి జీరా గణేష్ అన్నారు. సోమవారం మండల వ్యవసాయశాఖ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఈకెవైసి పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా మట్టి నమూనా పరీక్షలు కూడా చేయాలన్నారు. కౌలు రైతులను గుర్తించి వారికి గుర్తింపు కార్డులుఇవ్వడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. కావున ఎవరుకూడా విధులపట్ల నిర్లక్ష్యం వహించకుండా పనులు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విఏఏలు మధుకర్, సువర్ణ, సునీత, లలిత, లక్ష్మిరెడ్డి, దినేష్, శేఖర్, హైమావతి, శ్రీనివాసులు, సాయివంశీ, సుభాష్, విజయ్, ఎంపిఈఓలు బసవరాజు, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## వేసవి డిజిటల్ తరగతులను ఉపయోగించుకోండి

**- యుటీఎఫ్ సత ్యప్రకాష్**

**బనగానపల్లె, మే5, ప్రభాతవార్త:** విద్యార్థులను వేసవి డిజిటల్ తరగతులను వినియోగించుకోవడానికి కస్బా పాఠశాలకు రావడం అలవాటు చేసుకోవాలని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కె.సత్యప్రకాష్ కోరారు. ఈ సందర్భంగా సత్యప్రకాష్ మాట్లాడుతూ ఏప్రిల్ 24వ తేది నుండి నేటికి 12వ రోజుగా పాఠశాలలో వేసవి డిజిటల్ తరగతులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇందులో భాగంగా 12వ రోజు తెలుగు అంశానికి సంబంధించి సరళ పదాలు, ద్విత్వాక్షరా పదాలు, సంయుక్త అక్షరాలను, వినియోగ పదాలను మరియు కథాకార్డుల నుంచి కథలను చదివించడం జరిగిందన్నారు. ఈ విధంగా విదా ్యర్థుల్లో వినడం, మాట్లాడడం, చదవడం, రాయడం అంశాల్లో పట్టుసాధించాలన్నారు. కథలు చదివి అర్థం చేసుకుని సొంతంగా రాయగలిగే స్థితికి రావాలని విదా ్యర్థులకు సూచనలు ఇచ్చారు. అంతేకాకుండా ఇంగ్లీష్, గణితం మొదలైన అంశాల్లో కూడా విద్యార్థులకు తర్ఫీదును ఇసు ్తన్నమన్నారు. అందుచేత తల్లిదండ్రులు విద్యార్థులను డిజిటల్ తరగతులకు పంపాలని కోరారు. ఈ కార ్య క్రమంలో కస్బా పాఠశాల విదా ్యర్థులు పాల్గొన్నారు.

## చైన్ లాగి రైళ్లు ఆపితే కఠిన చర్యలు తప్పవు

**- ఆర్‌పీఎఫ్ ఎస్ఐ మల్లేశ్వరయ్య**

**ఆదోనిలీగల్, మే05, ప్రభాతవార్త;** చైన్ లాగి రైళ్లను ఆపితే కఠిన చర్యలు తప్పవని ఆదోని రైలే ్వ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్‌పీఎఫ్) ఎస్ఐ మల్లేశ్వరయ్య అన్నారు. సోమవారం మండలంలోని కుప్పగల్ రైలే ్వ స్టేషన్ సమీపంలోని ఎరిగేరి, కోసిగి, పాండవగల్లు సమీప ప్రాంతాల ప్రజలకు అవగాహన కల్పించారు. వివిధ గ్రామాల ప్రజలు, కూలీ పనుల నిమిత్తం రాయచూరుకు వెళ్లి తిరిగి వచ్చేటప్పుడు రైలు చైన్ లాగి దిగి వెళ్తారన్నారు. చైన్ లాగితే జరిమానాతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కొన్ని సందర్భాల్లో రైళ్ల రైలే ్వస్టేషన్‌కు ముందే (రైలు క్రాసింగ్ వల్ల) రాత్రుల్లో ఆగితే ప్రయాణికులు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. టిక్కెట్టు లేకుండా ప్రయాణం చేయడం కూడా నేరమన్నారు. రాత్రులు ప్రయాణం చేసేవారు చాలా జాగ్రత్తగా ఉండాలని, అపరిచితుల నుంచి ఎలాంటి తినుబండారాలు తీసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పీఎఫ్ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## కారల్‌మార్క్స్ ఆశయాలను సాధిద్దాం...

**- సీపీఐ నాయకులు - ఘనంగా కారల్‌మార్క్స్ జయంతి**

**దేవనకొండ, మే05, ప్రభాతవార్త;** మార్క్సిస్టు మహోపాధ్యాయుడు, ప్రపంచ మేధావి, తత్వవేత్త కారల్ మార్క్స్ సేవలు మరువలేనివని, ఆయన ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని సీపీఐ పార్టీ మండల కార్యదర్శి ఎం.నరసారావు, మండల సహాయ కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు, రైతు సంఘం మండల సీనియర్‌నాయకులు వై.కందప్ప పిలుపునిచ్చారు. ఈ మేరకు దేవనకొండలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో కారల్ మార్క్స్ 207వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కారల్‌మార్క్స్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ చరిత్రను మార్చిన మహామేధావి మార్క్సిస్టు మహోపాధ్యాయుడు, తత్వవేత్త కారల్ మార్క్స్ ప్రపంచ గతిని మార్చిన మహోన్నత వ్యక్తి అని ఆయన సేవలను కొనియాడారు. కారల్‌మార్క్స్ ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల నాయకులు శేఖర్, కృష్ణ, వీరాంజనేయులు, నాగేంద్ర, కోదండ, సుబ్బయ్య, రామాంజనేయులు, విద్యార్థి, యువజన సంఘం నాయకులు భాస్కర్, రామంజి, నరేష్ తదితరులు పాల్గొన్ననరు.

## నాటుసారాపై ఉక్కుపాదం మోపుతాం


**- మోటార్ సైకిల్, 20 లీటర్ల నాటుసారా స్వాధీనం**



**ఆదోనిలీగల్, మే05, ప్రభాతవార్త;** నాటుసారాపై ఉక్కుపాదం మోపుతామని, నాటుసారాను తరలిస్తే జైలుకు పంపుతామని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ ఎస్.కె.జె. సైదుల్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం ఆలూరు రోడ్డులోని లక్ష్మమ్మవ్వ ఆర్చ్ వద్ద 20 లీటర్ల నాటుసారాయిని తరలిస్తుండగా నెరణికితండా గ్రామానికి చెందిన పూజారి హరినాయక్ మోటార్ సైకిల్‌ను వదిలేసి పారిపోయాడన్నారు. సదరు వ్యక్తి వద్ద యొక్క పల్సర్ బైకును, 20 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఎవరైనా అక్రమంగా నాటుసారాను తయారు చేసినా, అమ్మినా, సరఫరా చేసినా అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో ట్రాక్టరులోని పశుగ్రాసం దగ్ధం

**రుద్రవరం, మే 5, ప్రభాతవార్త**



విద్యుదాఘాతంతో ట్రాక్టరులోని సుమారు రూ.50వేల విలువచేసే పశుగ్రాసం దగ్ధమైంది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం మండలంలోని తువ్వపల్లె గ్రామ సమీపంలో ఉన్న రంగాపురం బావి వద్ద రెడ్డిపల్లె గ్రామానికి చెందిన గద్దంచిన్నకృష్ణయ్య అనే రైతు ట్రాక్టరుతో పశుగ్రాసం తీసుకుని వస్తుండగా కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగెలు తగిలి మంటలు వ్యాపించడంతో ట్రాక్టరులోని పశుగ్రాసం పూర్తిగా కాలిపోయింది. దీంతో ట్రాక్టరు డ్రైవర్ చాకచక్యంగా ట్రాక్టరు లిఫ్టు సహాయంతో పశుగ్రాసాన్ని కిందకు పడవేశారు. ట్రాక్టరు పాక్షికంగా దెబ్బతినడంతో సుమారు రూ.లక్ష నష్టం వాటిల్లినట్లు రైతులు తెలిపారు. ప్రభుత్వం స్పందించి రైతును, ట్రాక్టరు యజమానిని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ప్రసాద్ మృతి ఉపాధ్యాయలోకానికి తీరని లోటు

**చాగలమర్రి, మే 5, ప్రభాతవార్త :** మండలంలోని చెంచుగూడెంలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ప్రసాద్(60)అకాల మృతి ఉపాధ్యాయ లోకానికి తీరని లోటని ఎస్‌టియు రాష్ట్ర కన్వీనర్ నాగేంద్రకుమార్ తెలిపారు. సోమవారం ఆయన మరణవార్త తెలుసుకున్న ఎస్‌టియు నాయకులు, మండలంలోని ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు ఆయన మృతదేహానికి నివాళులర్పించారు. చాగలమర్రి ఎంపిపి వీరభద్రుడు ఉపాధ్యాయుడు ప్రసాద్ మరణవార్త తెలుసుకుని ఆయన నివాసం వద్దకు చేరుకుని మృతదేహాని ్న సందర్శించి నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే ఉమ్మడి కర్నూలు జిల్లా ఎస్‌టియు నాయకులు, జిల్లా అధ్యక్షులు మౌలాలి, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ అమీర్‌ఖాన్, జిల్లా ఉపాధ్యక్షులు నరసింహారావు, ఎంఇఓ అనురాధ, నయంతుల్లా, టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్.అన్సర్‌బాష, మండల ఎస్‌టియు, పిఆర్‌టియు ఉపాధ్యాయ సంఘం నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

## వేసవికాలంలో పట్టణ ప్రజలకు త్రాగునీటి సమస్యకు పరిష్కారం

**మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎంఏ రషీద్, కమీషనర్ రమేష్‌బాబు**



**ఆత్మకూరు, మే05, ప్రభాతవార్త:** వేసవికాలంలో పట్టణ ప్రజలకు త్రాగునీటి సమస్య తలెత్తకుండా మున్సిపల్ అధికారుల ఆద్వర్యంలో ముందస్తుగానే ఆ సమస్యకు శాశ్విత పరిష్కార మార్గం చూపడం జరుగుతుందని ఆత్మకూరు మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎంఏ రషీద్, మున్సిపల్ కమీషనర్ ఎల్.రమేష్‌బాబు, టిడిపి పట్టణ అధ్యక్షుడు జెట్టి.వేణుగోపాల్‌లు అన్నారు. సోమవారం పట్టణంలోని 4వ వార్డు పరిధిలో ఎస్పీజిపాలెం, ఎబిఎం పాలెం సమీపంలోని మున్సిపాలిటి స్థలంలో నూతన బోరుకు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి చొరవతో ప్రజల దాహార్తికి శాశ్విత పరిష్కారం చూపించే విదంగా కృషి చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా పట్టణ ప్రజలకు 24వార్డుల పరిధిలో త్రాగునీటికి శాశ్విత పరిష్కారం చూపించే విదంగా కృషి చేస్తున్నారని అన్నారు. కౌన్సిల్ సమావేశంలో ఆమోదం తెలిపిన నూతన బోరులను వేసేందుకు భూమి పూజ చేపట్టడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో 4వవార్డు కౌన్సిలర్ సుగుణమ్మ, టిడిపి మహిళ నాయకురాలు సరోజమ్మ, టిడిపి యువ నాయకులు అశోక్, రమేష్, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

## ఆర్‌టిసి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎన్ఎంయుఏ పోరాటం

**: రాష్ట్ర కమిటి పిలుపు మేరకు తహశీల్దార్ రత్నరాధికకు వినతి పత్రం**

**ఆత్మకూరు, మే05, ప్రభాతవార్త:** ప్రయాణికులను సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరవేస్తూ ఆర్‌టిసి ఉద్యోగుల సమస్యల పరిష్కరించే విదంగా అధికారులు ముందుకు రావాలని ఆత్మకూరు ఆర్‌టిసి ఎన్ఎంయుఏ అసోసియేషన్ రిజినల్ నాయకులు సికె.కుమార్, డిపో అధ్యక్షులు ఎ.కలిముల్లా, డిపో సెక్రటరి ఎంఎం బాష, జాయింట్ సెక్రటరి రహంతుల్లా, డెలిగేట్ ఎవి.గోపాల్‌లు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో రత్నరాధికకు ఆర్‌టిసి యూనియన్ తరపున వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నేషనల్ యూనియన్ మజ్దూర్ ఆద్వర్యంలో ఉద్యోగుల సమస్యలు ఎన్నో ఉన్నాయని గుర్తు చేశారు. పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్లు వెంటనే అమలు చేయాలని గుర్తు చేశారు. ఆర్‌టిసి శాఖలో ఖాళీగా ఉన్న కండెక్టర్, డ్రైవర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. మరణించిన కార్మిక కుటుంబానికి పెండింగ్‌లో ఉన్న ఉపాధి కల్పించాలన్నారు. వీటితో పాటు పెండింగ్‌లో ఉన్న ఇన్సురేన్సు బీమా చేసే విదంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర కమిటి ఇచ్చిన పిలుపు మేరకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని వివరించారు.

## చేతులు కడుక్కుందాం..ఆరోగ్యంగా ఉందాం..!

**జూపాడుబంగ్లా, మే,5 ప్రభాతవార్త**



ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం చేతుల్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని హెల్త్‌సూపర్ వైజర్ విజయ లక్ష్మమ్మ, వెలుగు సిసిలు గాంధీ, జయలక్ష్మిలు అన్నారు. జూపాడుబంగ్లా లోని కాశనగర్ కాలనీలో సోమవారం అంతర్జాతీయ హ్యాండ్ వాషింగ్ డే సందర్బంగా పరిసరాల పరిశుభ్రత, చేతులు శుభ్రం చేసుకోవడంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ చేతులు కడిగేది మురికినంతా శుభ్రం చేసుకోవాడానికని, చేతులకు సబ్బు రాసుకున్న చేతి వేళ్లను శుభ్రంగా కనీసం 20 సెకన్లు పాటు రుద్దుకుంటూ కడగాలన్నారు. కొందరు చేతులు కడుక్కునేటపుడు ఆదరా బాదరా కడిగేసుకుంటారన్నారు. రెండు వేళ్లకూ మధ్యనుండే చోట్ల లేదా గోర్ల చివరల్లో అంతగా శుభ్రం చేసుకోరన్నారు. చేతులు కడుక్కోవడమంటే వేలికి వేలికి మధ్య నుండే చోట్లలో, అలాగే గోర్ల కింద కూడా శుభ్రంగా కడ్కుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యకార్యర్త సావిత్రి, సిసిలు సింగ్ నాయక్, కరుణాకర్, జయపాల్, విఓలు తిమ్మరాజు, భాష్కర్, బాలస్వామి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏఎన్ఎం సూపర్‌వైజర్ల పై అనుచిత వ్యాఖ్యాలు చేయడంపై ఆగ్రహం

**ఆస్పరి, మే 5, ప్రభాతవార్త:** ఏఎన్ఎం, సూపర్‌వైజర్ల పైన అనుచిత వ్యాఖ్యాలు చేయడం సరైంది కాదని తెలుగునాడు మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ రాష్ట్ర అధ్యక్షులు నాగరాజు, సచివాలయ ఏఎన్ఎం యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ గంటా సంధ్యారాణి అన్నారు. సోమవారం స్తానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం వద్ద నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతు వైద్య ఆరోగ్యశాఖలో గ్రామీణ ప్రాంతాలలో పనిచేస్తున్న ఎంఎల్‌హెచ్‌పి ల డిమాండ్ల సాధన కోసం గత కొద్ది రోజులుగా ధర్నా కార్యక్రమం చేస్తున్నారు. వారి డిమాండ్ల సాధన కోసం చేస్తు తమ సాటి ఉద్యోగులు అయిన ఏఎన్ఎంలు, సూపర్‌వైజర్ల పైన అనుచిత మైనటువంటి వ్యాఖ్యాలు చేయడం సమంజసం కాదనా్రు. ఈ విషయాన్ని రాష్ట్ర ఉన్నతాధికారుల దృష్టికి ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. అనుచిత వ్యాఖ్యాలు చేసిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ అసోసియేషన్ నాయకులు మనోహర్, ల్యాబ టెక్నిషియన్ అసోసియేషన్ నాయకుడు హారికృష్ణ, ఎన్జీవో సంఘం నాయకుడు రామకృష్ణ, ఎంపీహెచ్ఈవో వెంకటేశ్వర్లు, హెల్త్‌సూపర్‌వైజర్లు శ్రీనువాసులు, వసంతకుమారి, లక్ష్మికాంతం, ఏఎన్ఎంలు నీరమ్మ, లక్ష్మిదేవి, పద్మా, రాధా, ఆశా వర్కర్లు పాల్గొన్నారు..

## బదిలీపై వెళ్తున్న కెనరా బ్యాంక్ మేనేజర్ పీల్డ్ ఆఫీసర్‌కు సన్మానం



**పగిడ్యాల మే 5, ప్రభాతవార్త** బదిలీపై వెళ్తున్న కెనరా బ్యాంకు మేనేజరు బట్ట తిరుమల కావేరి, పీల్డ్‌ఆఫీసర్ కె.రంగస్వామిలకు సోమవారం స్థానిక స్త్రీశక్తి భవనంలో పగిడ్యాల మండల సమాఖ్య, ఎపిఎం ఎన్.కళావతి, సిసిలు, వివోల ఆధ్వర్యంలో దుశ్శాలువాలు కప్పి పూలమాలలువేసి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్బంగా ఎపిఎం కె.కళావతి మాట్లాడుతూ ఉద్యోగస్తులకు బదిలీలు సర్వసాదారణమనీ, అయితే వారు అంకిత భావంతో పనిచేసిన రోజులను వారి చేసిన సేవలను ఎప్పటికి మరిచిపోలేరన్నారు. బ్యాంకు మేనేజరు బట్ట తిరుమల కావేరి బ్యాంకు గ్రూపుల రికవరీ, లోన్స్ విషయంలో భాగా సహకారం అందించారన్నారు. బ్యాంకు లింకేజి టార్గెట్ వందశాతం చేయడానికి బ్యాంకు మేనేజరు బట్ట తిరుమల కావేరి ఎంతగానే సహాయ సహకారాలు అందించారనీ వారి సేవలను ఎపిఎం కళావతి కొనియాడారు. ఈకార్యక్రమంలో మండల సమాఖ్య సభ్యులు, పొదుపు సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయానికి సహకరించండి

**వెల్దుర్తి, మే5, ప్రభాతవార్త**

మండలంలోని చెర్లకొత్తూరు సబ్‌స్టేషన్ పరిధిలోని బోగోలు, గుంటుపల్లి గ్రామాల్లో ఆర్‌డిఎస్ఎస్ పనులు జరుగుతున్నాయని మండల విద్యుత్ ఇంచార్జ్ ఏఇ రాఘవేంద్ర ప్రసాద్ తెలిపారు. దీంతో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు. అదేవిధంగా రైతులకు ఇచ్చే విద్యుత్ సరఫరా వేళలు ఉదయం 5గంటల నుంచి 10గంటల వరకు మధ్యాహ్నం 2గంటల నుంచి 6గంటల వరకు నిర్ణయించడమైందన్నారు. విద్యుత్ వినియోగదారులు, రైతులు సహకరించాలని ఆయన కోరారు.

## రామ్‌కో ఆధ్వర్యంలో చింతలాయిపల్లె నాయినిపల్లె గ్రామాల్లో స్మార్ట్ టాయిలెట్ల నిర్మాణం పూర్తి



**కొలిమిగుండ్ల, మే5, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని చింతలాయిపల్లె, నాయినిపల్లె గ్రామాల్లో స్మార్ట్ టాయిలెట్ల నిర్మాణం పూర్తయినట్లు రామ్‌కో ప్రతినిధులు తెలిపారు. వివరాల్లోకి వెళితే నాయినిపల్లె గ్రామంలో 25 స్మార్ట్ టాయిలెట్లు, చింతలాయిపల్లె గ్రామంలో 25 స్మార్ట్ టాయిలెట్లు రామ్‌కో ఆధ్వర్యంలో నిర్మాణం పూర్తి చేశారు. ఒక్కొక్క టాయిలెట్‌కు రూ.50వేల చొప్పున రూ.25లక్షలు ఖరు ్చ చేసినట్లు రామ్‌కో అధికారులు తెలిపారు. దీనికి అదనంగా ఈ రెండు గ్రామాల్లో మహిళలకు శానిటరీ న్యాప్‌కిన్స్ పంపిణీ చేశారు. ఈ కార ్యక్రమంలో పిఆర్వో భరత్‌రెడ్డి, సిహెచ్ఆర్ అఖిల్ మరియు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే చింతలాయిపల్లె గ్రామ టీడీపీ నాయకుడు అంబటి వివేకానందరెడ్డి చేతుల మీదుగా శానిటరీ న్యాప్‌కిన్స్ పంపిణీ చేశారు.

## ఘనంగా అమ్మవారి కుంభాభిషేక, గట్టాభిషేక మహోత్సవం



**నంద్యాల, మే 5, ప్రభాతవార్త ప్రతినిధి :** నంద్యాల నూనెపల్లెలో సోమవార వాసవీకన్యకాపరమేశ్వరిదేవీ దేవవస్థానంలో కుంభాభిషేకమహోత్సవం, గట్టాభిషేక మహోత్సవం మొదటిరోజు నంద్యాల చెరువు వద్ద నిర్వహించారు. ఉదయం 6.30గంటలకు శివాలయం దగ్గర నుంచి 1500 కలశాలతో గంగనుఊరేగింపుగా వాసవికన్యకా పరమశ్వరి దేవస్థానం వరకు తీసుకుని వచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘం, యువజనసంఘం, మహిళాసంఘం వారు పాల్గొని పురవీధుల గుండా ఉత్సవాని ్న కొనసాగించారు. ఉదయం కలశస్థాపన, సాయంత్రం హోమం జరిపారు.

## నేలబెలుం మల్లేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు



**కొలిమిగుండ్ల, మే5, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని బందార్లపల్లె గ్రామ సమీపంలో ఉన్న నేలబెలుంలో శ్రీ మల్లేశ్వరస్వామికి వైశాఖ మాసం సోమవారంను పురస్కరించుకుని భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు, అంకరణలు విశేషంగా నిర్వహించారు. బందార్లపల్లె గ్రామ ప్రజలు మరియు కర్నూలు, అనంతపురం, నంద్యాల, కడప జిల్లాలకు చెందిన భక్తులు స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ అర ్చకులు రవిస్వామి తెలియజేశారు.

## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు గ్రామసభ

**నందికొట్కూరు, మే 5, ప్రభాతవార్త:**



మండల పరిదిలోని 10.బొల్లవరం గ్రామంలో మండల వ్యవసాయశాఖ అధికారి పి.షేక్షావలి, యూనిట్ ఇన్‌చార్జ్ ఎస్.కలిముల్లా షాఖాద్రి ప్రకృతి వ్యవసాయంపై రైతులకు గ్రామసభ నిర్వహించి వివరించారు. సోమవారం గ్రామంలో ఖరీఫ్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా గ్రామస్థాయిలో పురవీధులలో ప్రకృతి వ్యవసాయంపై ర్యాలీ చేస్తు ప్రకృతి వ్యవసాయంపై పిఎండిఎస్ నవధాన్యాల సాగు ప్రాముఖ్యతను తెలియజేస్తు నినాదలు చేశారు. ఖరీఫ్ 2025 సంవత్సర ప్రణాళికలలో సేకరించవలసిన వివరాల గురించి తెలుపడం జరిగింది. ఏటీఎం మోడల్, ఏగ్రేడ్ మోడల్ గురించిపెరటి తోటల ఉపయోగాలు తెలిపారు. గ్రామంలోని రైతులందరు ప్రకృతి వ్యవసాయం చేసుకొని పెట్టుబడి తగ్గించుకోవాలని, భూమిని కాపాడుకోవాలని, నవధాన్యాలు పొలంలో వేసుకోవడం వలన రసాయన ఎరువుల వాడకం ఉండదని, ప్రధాన పంటకు కావలసిన అన్ని రకముల పోషకములు భూమి నుండి లభిస్తాయని, భూమి కోతకు గురికాకుండా ఉంటుందని అంతేకాక భూమిలో నీటిని ఇంకింపజేసే శక్తి పెరుగుతుందని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యసాయ వైఆర్ఎఫ్ శాస్త్రవేత్త డా.సయ్ద్ న్మాత్, సర్పంచ్, పంచాయితీ కార్యదర్శి నూరుల్లా, డిజిటల్ ఇన్‌చార్జ్ లలిత, ఎంపిఈవో శేషమ్మ తదితరులు పాల్గొన్నారు..

## రెండవ రోజు వారాహిరూపములో భక్తులకు దర్శణము



**కోవెలకుంట్ల, మే 5, ప్రభాతవార్త :** కన్యకాపరమేశ్వరీ వజ్రోత్సవ వేడుకల్లో బాగంగా నేడు అమ్మవారు సహస్ర చండీహోమం, వారాహి రూపములో భక్తులకు దర్శణము ఇచ్చారు. కోవెలకుంట్ల పట్ట్ణ ంలో వెలసిన కన్యకాపరమేశ్వరీ అలయం నిర్మాణము చేపట్టి 70 వసంతాలు అయిన సందర ్భముగా వజ్రోత్సవ వేడుకలు అదివారం నుండి అంగంగ వైభవముగా చేపట్టారు. అర్యవైశ్యులందరు ఇంటిల్లి పాటి అలయం అవరణంలో దర్శణము ఇస్తున్నారు. రెండవ రోజులు కూడ సహస్ర చండీ హోమం చేపట్టారు ఈ హోమంలో అర్యవైశ్యులతో పాటు ఇతరులు కూడా కూర్చుకున్నారు. ఇందులో 25 మంది పాల్గొన్నారు. అలయంలో అమ్మవారు వారాహి అలంకరణతో భక్తులకు దర్శనము ఇచ్చారు. ఈకార్యక్రమంలో అర్యవైశ్య సంఘం గౌరవ సలమాదారు కాల్వ శివనాగయ్య, మరియు అర్యసంఘం కమిటి సభ్యులుచ అర్యవైశ్య యుజన సంఘం ప్రసిడెంట్ కర్నాటి అబిలాష్‌అర్యవైశ్య మహిళా మండలి ప్రసిడెంట్ లింగాల వందన అద్వన్యంలో అన్ని కార్యర్కమాలు నిర్వహించారు.

## 90శాతం సబ్సిడితో రైతులకు విత్తనాలు పంపిణి చేయాలి



**పత్తికొండ, మే 5, ప్రభాతవార్త:** ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కు వేరుశెనగ విత్తనాలు 90శాతం సబ్సిడితో పాటు రైతులకు సరిపడినంత విత్తనాలు సరఫరా చేయాలని ఏపి రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్తానిక వ్యవసాయ డివిజన్ అధికారి కార్యాలయం వద్ద ధర్నా చేసి వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా సంఘం మండల కార్యదర్శి సిద్దూ మాట్లాడుతు పత్తికొండ ప్రాంతం అత్యంత వెనుబడిన ప్రాంతమని వర్షాలు మీద అధారపడి చేస్తున్న రైతులకు గత సంవత్సరం వేరుశెనగ పంట దిగుబడి అంతంత మాత్రమే వచ్చిందని దీంతో రైతులకు పెట్టిన పెట్టుబడులు రాక అప్పులపాలై తీవ్రంగా నష్టపోయారన్నారు. కనీసం ఈ ఏడాది అయిన ఖరీఫ్ ప్రారంభంలోనే వర్షాలు పడితే రైతులు వేరుశెనగా పంట సాగు చేయడానికి సిద్దంగా ఉన్నారని అధికారులు తగు చర్యలు తీసుకొని రైతులకు సరిపడినంత విత్తనాలు సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు పెద్దముని, వ్యవసా కార్మీక సంఘం నాయకులు వెంకటరామిరెడ్డి, నెట్టికంటయ్య, మాదన్న, రైతులు పాల్గొన్నారు.

## నిత్యన్నదాన వితరణ పథకంనకు దాతలు విరాళం

**శ్రీశైలంప్రాజెక్టు, మే05, ప్రభాతవార్త**



శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్యర్యంలో నిర్వహిస్తున్న నిత్యఅన్నదాన వితరణ పథకంనకు సోమవారంనాడు నెల్లూరు వాస్తవ్యులు ఎన్.రామాంజనేయులు దంపతులు రూ.1,00,116/-ల విరాళమును ఏఈఓ జి.స్వాములుకు అందజేసారు. విరాళం అందజేసిన దాతలకు దేవస్థానం తరుపున తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేసి ఘనంగా సత్కరించారు.

# విద్యార్థులను మోసం చేస్తున్న ప్రైవేట్ స్కూల్స్‌పై చర్యలు తీసుకోవాలి

**– విచారణ చేసి చర్యలు తీసుకోవాల డిఇఒను ఆదేశించిన కలెక్టరు**

**నంద్యాల, మే 5, ప్రభాతవార్త ప్రతినిధి**
తమ పిల్లలకు చేసిన మోసంపై విచారించి న్యాయం చేయాలని సోమవారం నంద్యాల పిజిఆర్ఎస్‌లో బహుజన టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే. .. గుడ్‌షప్పర్డ్ స్కూల్ నంద్యాలలో చదివిన విద్యార్థులు సాదేచరణ్‌తేజ్, సాదే సమీపలకు టిసిలు ఇచ్చేందుకు ఆ పాఠశాల వారు నిరాకరించారు. విశ్రాంత ఉపాధ్యాయులు అంకన్న ద్వారా నవభారత్ ఇంగ్లీషుమీడియం స్కూల్‌లో సాదెచరణ్‌తేజ్, సాదేసమీపలకు అడి ్మషన్లు ఇచ్చారు, రెగ్యులర్‌గా ఫీజులు కట్టించుకుని పదవతరగతి పరీక్షలు జమ్మలమడుగు ఒపెన్ స్కూల్‌లో పరీక్షలు వ్రాయించి నవభారత్ స్కూల్ యాజమాన్యం మోసం చేసిందని ఫిర్యాదు ద్వారా ఆరోపిస్తున్నారు. ఈ అంశంపై స్పందించిన కలెక్టర్ విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిఇఓ జనార్దనరెడ్డిని ఆదేశించారు. వివరాల్లోకి వెళితే .. .నంద్యాల మండలం కానాల గ్రామంలో నివాసవంటున్న సాదేలక్ష్మి, విజయకుమార్‌ల సంతానమైన చరణ్‌తేజ్, సాదేసమీప అనే విద్యార్థుల నుంచి రెగ్యులర్‌గా రూ.1,70,000 ఫీజులు కట్టించుకుని రసీదులు ఇచ్చి టిసిలకు, పరీక్షలకు మార్కుల మెమోలకు అంటూ సుమారు రూ.70వేలు తీసుకుని జమ్మలమడుగు ఒపెన్ స్కూల్‌లో పరీక్షలు వ్రాయించి నవభారత్ స్కూల్ యాజమాన్యం మోసం చేశారని, విచారించి న్యాయం చేయలని సోమవారం పిజిఆర్ఎస్‌లో కలెక్టరుకు ఫిరా ్యదు చేసినట్లు టీచర్ ఫెడరేషన్ వ్యవస్థాపక జిల్లా అధ్యక్షులు కె.సతీష్‌కుమార్ తెలిపారు. విద్యార్థులు సాదేచరణ్‌తేజ్, సాదే సమీపలు మాట్లాడుత తాము మొదట గుడ్‌షెప్పర్డ్ స్కూల్‌లో చదివామని, ఫీజులు కట్టే విషయంలో ఇబ్బంది ఏర్పడినపుడు వేధించారని, తదుపరి ఫీజులు చెల్లించుటకు వెళ్లినపుడు డబ్బులు తీసుకోకపోగా టిసిలు ఇవ్వాలని కోరినా ఇవ్వలేదన్నారు. ఈ విషయం నంద్యాల ఎంఇఓకు చెబితే వారు తమ మాటవినరని పట్టించుకోలేదని అన్నారు. అలాగే తమ సమీప బంధువు విశ్రాంత ఉపాధ్యాయులు అంకన్న ద్వారా నవభారత్ స్కూల్‌లో చేర్పించగా అక్కడ రెగ్యులర్‌గా అన్ని రకాల ఫీజులు చెల్లించి రసీదులు తీసుకున్నామని, పరీక్షల టైంలో తాము అర్హులు కాదని, జమ్మలమడుగు ఒపెన్ స్కూల్‌కు తీసుకువెళ్లి పదవతరగతి పరీక్షలు వ్రాయించి డబ్బులు అన్ని తీసుకుని మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సతీష్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు జరిగిన మోసం విచారించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, కలెక్టర్ ఆదేశాలమేరకు అక్రమంగా ఫీజులు వసూలుచేసిన పైకం రికవరి చేయించి క్రిమినల్ కేసు నమోదు చేయించాలని డిమాండు చేశారు.

## ప్రమాదంలో మరణించిన జనసేన క్రీయాశీల సభ్యునికి రూ.5 లక్షల ప్రమాద భీమా



**ఆళ్లగడ్డ, మే 5, ప్రభాతవార్త:** జనసేన పార్టీ క్రీయాశీల సభ్యత్వం తీసుకున్న దొర్నిపాడు గ్రామానికి చెందిన దుర్వేసుల నాగేంద్ర ప్రమాదంలో మరణించారు. జనసేన పార్టీ అధ్యక్షులు డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ రూ.5 లక్షలు ప్రమాద భీమా ఆర్థికసాయాన్ని నాగేంద్ర భార్య లక్ష్మి అకౌంట్‌కు ట్రాన్స్ ఫర్ చేశారు. నాగేంద్ర భార్య లక్ష్మి కుటుంబ సభ్యులు సోమవారం ఆళ్లగడ్డ జనసేన పార్టీ కార్యాలయానికి వచ్చి ప్రమాదంలో మరణించినందుకు రూ.5 లక్షల ప్రమాదభీమా మా కుటుంబ సభ్యులకు అందించిన డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్, ఉమ్మడి కర్నూలు జిల్లా కో-ఆర్డినేటర్ చింతా సురేష్‌బాబు, ఆళ్లగడ్డ జనసేన పార్టీ సన్వయకర్త మైలేరి మల్లయ్య, ఆళ్లగడ్డ నియోజకవర్గ ఐటి కో ఆర్డినేటర్ జంబులదిన్నె మామిళ్ళ సుదాకర్‌లకు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో జనసేన నాయకులు రాచంశెట్టి వెంకట సుబ్బయ్య, దేవాంజనేయులు, సజ్జల నాగేంద్ర, ఆవుల జగదీష్, చైతన్య, సుధాకర్ పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

**– ఎంపిడిఓ వరలక్ష్మి**



**హాలహర్వి, మే05, ప్రభాతవార్త;** సచివాలయ ఉద్యోగులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎంపీడీఓ వరలక్ష్మి హెచ్చరించారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని కొంతమంది సచివాలయ ఉద్యోగులు విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. సచివాలయాలకు వచ్చే ప్రజల పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకోవాలన్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. మీ ద్వారా పరిష్కారం గాని సమస్యలను తనదృష్టికి తీసుకొస్తే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. సచివాలయ సిబ్బంది హాజరు తప్పనిసరిగా వేయాలన్నారు. సమాచారం ఇవ్వకుండా ఎవరైనా విధులకు డుమ్మా కొడితే మెమోలు జారీ చేస్తామని హెచ్చరించారు.

## విద్యార్థులు వినడం చదవడం వల్ల జ్ఞానం పెంచుకుంటారు

**– గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ**

**పగిడ్యాల, మే 5,ప్రభాతవార్త :** విద్యార్థులు వినడం చదవడంవల్ల జ్ఞానం పెంచుకుంటారనీ గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ అన్నారు. వేసవి పునశ్చరణ కార్యక్రమంలో బాగంగా సోమవారం గ్రంథాలయంలో విద్యార్థులు హింది అక్షరమాలలు గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ నేర్పించారు. హింది గుణితాలు విద్యార్థులు రాసి చూపించారు. పేదరాసి పెద్దమ్మ కథలు విద్యార్థుల చేత చదివించి దాని బావనను వివరించారు. క్యారమ్స్, చెస్, క్రికెట్ ఆటలు విద్యార్థులు ఆడుకున్నారు. గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ విద్యార్థులకు బిస్కెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీపాఠశాల విద్యార్ధులు పాల్గొన్నారు.

## నంద్యాల నియోజకవర్గ కమిటీలను పూర్తిచేయాలి

**– మంత్రి ఎన్ఎండి.ఫరూక్‌ను కలిసిన పరిశీలకుడు పోతురాజు రవికుమార్**



**నంద్యాల, మే 5, ప్రభాతవార్త ప్రతినిధి**
ఈనెల 18 నాటికి రాష్ట్రకమిటీలు మినహా అన్ని కమిటీలను పూర్తిచేయాలనే రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఆదేశాలతో నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్రన్యాయ, మైనార్టీ, సంక్షేమశాఖమంత్రి ఎన్ఎండి.ఫరూక్‌తో నంద్యాల తెలుగుదేశం పార్టీ పరిశీలకులు పోతురాజు రవికుమార్ సోమవారం భేటీ అయ్యారు. అనంతరం పలు కమిటీలపై వారిరువు చర్చించారు. ఈ సందర్భంగా పోతురాజు రవికుమార్ మాట్లాడుతూ చంద్రబాబు ఆదేశాలమేరకు మంత్రి ఫరూక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కమిటీల గురించి చర్చించామన్నారు. నేటికి దాదాపు 70శాతం ఎఎస్ఎస్(కుటుంబ సాధికార సారథులు) సహా వార్డుకమిటీలను పూర్తి చేశామని తెలిపారు. మరో రెండురోజుల్లో వందశాతం కెఎస్ఎస్‌ను పూర్తిచేస్తామని తెలిపారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు భద్రత కల్పించాలి

**– ఉద్యోగులను తొలగించడం ఆపాలి**
**– రిటైర్మెంట్ వయస్సు 62 సంవత ్సరాలు చేయాలి**



**కల్లూరు, మే 5, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో సుమారు 1994 నుండి ఔటో ్సర్సింగ్ ఉదో ్యగులుగా 30 సంవత ్సరాలుగా యార్డు అసిస్టెంట్‌గా, వాచ్‌మెన్, అటెండర్లు, డిఇఒలు, సుబాబులు, అసిస్టెంట్‌లు రైతు బజార్లలో సెక్యూరిటి గార్డులుగా ఔట్సో ర్సింగ్‌ల్లో అనేక విధాలుగా పనిచేస్తున్న మాపై ప్రభుత్వం వివక్ష చూపిస్తుందని సిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఖాజా పఠాన్ గౌరవ సలహాదారుల శ్రీరాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి వి కిరణ్ అధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారవేదికలో జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషాకు వినతిపత్రం సమర్పించారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడిన తరువాత మార్కెట్ కమిటీలో పనిచేస్తున్న ఔట్సో ర్సింగ్ ఉద్యోగులను ఎక్కువగా తొలగించారు. మేం హైకోర్టు వరకు పోతే ఉత్తర్వులు మాకు అనుకూలంగా రావడంతో తిరిగి విధుల్లో చేర్చుకున్నారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగం ఇవ్వాలన్న మార్కెటింగ్ కమిషనర్ పర్మిషన్ ద్వారా అదేశాలు జారీచేయగలరని సుమారు 20 సంవత ్సరాలు సర్వీసు పూర్తి అయిన ప్రతి ఒక్కరికి హెచ్ఆర్ పాలసీ మినిమం టైం స్కేల్ అమలు చేయాల్సిందిగా కోరుతూ ఈ తొలగింపులు నిలుపుదల చేయాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులుగా మాదిరిగానే ఔట్‌సో ్సరింగ్ ఉదో ్యగులకు కూడ రిటైర్మెంట్ వయసు 62 సంవత ్సరాలకు వర్తింపచేయాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నాగరాజు, ట్రెజరర్ బతుకన్న, జిల్లా నాయకులు చెంచన్న, శీలన్న, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలని తహసిల్దార్‌కు వినతి పత్రం



**నందికొట్కూరు,మే 5,ప్రభాతవార్త:** గత కొద్ది రోజులుగ ఎన్ఎంయూఏ ఆధ్వర్యంలో ఆర్టీసీ ఉద్యోగుల డిమాండ్లను పరిష్కారించాలని ఆంధో ళనలు చేశారు. అందులో భాగంగా రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు సోమవారం తహసిల్దార్ బి.శ్రీనువాసు లుకు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలని కోరుతు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎన్ఎంయూఏ నాయకులు మాట్లాడుతు ఉన్నతాధికారులు ఉద్యోగులకు పనిష్మెంట్ల విషయంలో ఇచ్చిన 01/2019 సర్కులర్‌ను మా డిపో నందు అమలు జరిపించాలి, చట్ట ప్రకారంగా బస్సులో ప్రయాణించేవారే టికెట్టు తీసుకునే భాధ్యత వహించాలి తదితర డిమాండ్లను వెంటనే పరిష్కారించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రీజినల్ వైస్ ప్రసిడెంట్ పి.సుధాకర్, డిపో కార్యదర్శి వై.డి.ఆర్.స్వామి, జి.వి.రత్నం, డి.బి.నారాయణ, హానీఫ్, ఏ.నారాయణ, నరేష్,సిసిఎస్ డెలిగేట్ రామస్వామి, కె.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ సనాతన ధర్మం చిన్నప్పుడే నేర్పడం అవసరం



**కర్నూలు విద్య, మే 5, ప్రభాతవార్త:** విశ్వహిందూ పరిషత్ కర్నూలు జిల్లా శ్రీ అభయాంజనేయస్వామి ప్రఖండలోని హరిశ్చంద్ర శరీన్ నగర్ శ్రీసద్గురు త్యాగరాజ సీతారామాలయంలో గత 6 రోజులుగా విజ్ఞాన వికాస్ బాల సంస్కారణ కేంద్రం ఆధ్వర్యంలో జరుగుతుంది. బాలబాలికల వేసవి శిక్షణ శిబిరం ముగింపు సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్వహిందూ పరిషత్ దక్షిణాంధ్ర రాష్ట్ర మీడియా కన్వీనర్ మాళిగి భానుప్రకాష్ మాట్లాడుతూ మొక్కైవంగనిది, మానై వంగదన్న నాణుడి అనుసరించి చిన్నప్పుడు సనాతన హైదవ ధర్మరంలోని సాంస్కృతి సాంప్రదాయం దేశభక్తి, దైవభక్తి సామాజిక సమరస్యత వంటి సుగుణాలను అలవాటు చేయడానికి చిన్నప్పుడే బీజం పడాలని తద్వారా పిల్లలంతా పెద్దవారై దేశం కోసం ధర్మం కోసం పనిచేసేలా వారిని సంఘటితం చేయడానికి ఇటువంటి బాల బాలికల వేసవి శిక్షణ శిబిరాలు ఉపయోగపడతాయని తెలిపారు. వెంకటేశ్వరస్వామి ప్రఖండ కార్యదర్శి కరణం సుధాకర్ మాట్లాడుతూ ఇంత మంది పిల్లలు చక్కగా శ్లోకాలు, పాటలు పద్యాలు పాడుతుంటే తన చిన్నతనం గుర్తుకు వస్తుందని తాము ఒకటవ పట్టణ పోలీస్‌స్టేషన్ వద్ద మెయిన్ బజారులో ఉన్న రామాలయంలో మాళిగి నారాయణాచార్యులు మాళిగి వ్యాసరాజుల ఆధ్వర్యంలో బాలసంస్కరణ కేంద్రంలో శిక్షణ పొందామని అప్పుడు నేర్చుకున్నవి ఇప్పటికి మరిచిపోలేదన్నారు. అనంతరం పిల్లలందరికి విచ్చేసిన అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమం విశ్వహిందూ పరిషత్ మాతృశక్తి కన్వీనర్ శ్రీమతి మాళికి పావని నిర్వహించారు. ప్రసాద వితరణతో కార్యక్రమం సమాప్తమైంది. ఈకార్యక్రమంలో శ్రావన్, సహస్ర , 60 మంది బాలబాలికలు పాల్గొన్నారు.

## జాబ్ మేళాలో 152 మంది ఉద్యోగాలకు ఎంపిక



**ఆళ్లగడ్డ, మే 5, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆళ్లగడ్డ నియోజకవర్గం పరిధిలోని నిరుద్యోగులకు సోమవారం ఆళ్లగడ్డ అనంత డిగ్రీ కళాశాలలో ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాలో 152 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని కళాశాల కరస్పాండెంట్ అనంత రామసుబ్బారెడ్డి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వి శ్రీకాంత్‌రెడ్డిలు తెలిపారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ ఈజాబ్ మేళాకు 14 ప్రైవేట్ కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారన్నారు. సుమారు 321 మంది నిరుద్యోగులు జాబ్ మేళాకు హాజరు కాగ వారిలో 152 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని తెలిపారు.

## పేద విద్యార్థులకు ప్రైవేట్‌లో ఉచిత విద్య

**కర్నూలు విద్య, మే 5, ప్రభాతవార్త:** విద్యాహక్కు చట్టానికి అనుగుణంగా ప్రతి పేద విద్యార్థికి కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో అడ్మిషన్లు కలి ్పంచాలని జిల్లా విద్యాధికారి ఎస్ శామ్యూల్ పాల్ తెలిపారు. ధరఖాస్తు చేసుకున్న వారికి నిబంధనలకనుగుణంగా సీట్లు కేటాయించాలన్నారు. ఈమేరకు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేశారు. అన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకున్న వివరాలను ఎప్పటికప్పుడు తెలియజేయాల్సి ందే అన్నారు. ఉచిత విద్యకు ధరఖాస్తులు ప్రారంభమయిన నేపద్యంలో జిల్లాలోని మండల విద్యాశాఖాధికారులు విద్యాహక్కు చట్టం నిర్దే ్శించిన విధంగా ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలలో 2025-26 విద్యాసంవత ్సరానికి 1వ తరగతిలో ఉచిత ప్రవేశాలకు సంబంధించి అన్‌లైన్ రిజిస్ట్రేషన్లు మే 2 నుండి ప్రారంభం అయ్యాయన్నారు. ఈప్రక్రియ మే 19 వరకు కొనసాగుతుంది. జిల్లాలో ప్రారంభం రోజున ఆశించిన మేరకు విద్యార్థుల నుంచి రిజిస్ట్రేషన్ జరగలేదని జిల్లా వ్యాప్తంగా ఉన్న మండలాల ఎంఈఓలు, పర్యవేక్షణ అధికారులు ఈవిషయమై విస్తృత ప్రచారం కల్పించి పేద ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. అన్నిసచివాలయాలు, మండల విద్యాధికారుల కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ కోసం ప్రత్యేక హెల్ప్ డేస్క్‌లు ఏర్పాటు చేసి ఫోటోలు షేర్ చేయాలన్నారు. అర్టీఈ 12(1)సి అడ్మిషన్ల విషయంలో మరింత విస్తృత ప్రచారం కల్పించి రిజిస్ట్రేషన్లలో విద్యార్థులకు, ప్రజలకు సహాయపడడానికి హెల్ప్‌డెస్క్‌లు ఏరా ్పటుచేసి నేటి నుండి వీలైనంత ఎక్కువ మందితో తమ మండలాల్లో రిజిస్ట్రేషన్లు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈవిషయమై ఎప్పటికప్పుడు డిఈఓ కార్యాలయంతో సంప్రదింపులు జరపాలన్నారు.

## గుడుంబాయి తాండాలో నాటుసారా స్థావరాలపై దాడులు



**కర్నూలు హాస్పిటల్, మే 5, ప్రభాతవార్త:** ప్రొహిబిషన్ మరియు ఎక్సై ్జ్‌స్టేషన్ కర్నూలు పరిధిలో ఓర్వకల్లు మండలం గుడుంబాయి తండాలో సోమవారం నాటుసారా స్థావరాలపై దాడులు నిర్వహించడం జరిగింది. ఈదాడుల్లో సుమారు 1600 లీటర్ల నాటుసారాను, తయారీకి వచ్చే బెల్లం ఊటను ధ్వంసం చేయడమే కాక 45 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకోవడం జరిగిందని ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఈదాడుల్లో అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కర్నూలు రాజశేఖర్ గౌడ్, స్టేషణ ఇన్‌స్పెక్టర్ చంద్రహాస్ వారి వారి సిబ్బందితో ఈ దాడులు నిర్వహించడం జరిగింది. తదుపరి గ్రామస్తులనుద్దేశించి నాటుసారా అమ్మడం కానీ, తయారు చేయడం, రవాణా చేయడం చట్టరిత్యా నేరమన్నారు. దాడుల్లో గుర్తించినటువంటి వ్యవక్తుల జాబితాను వివరించి వీరందరిని త్వరలో అరెస్టుచేస్తామని దానికి మీవంతు సహాయ సహకారాలు అందించాలని తెలియజేశారు. ఇకమీదట నాటుసారా తయారుచేయడం అనేది పూర్తిగా మానివేయాలని లేనిచో చట్టాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. నాటుసారా లేని గ్రామంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రభుత్వం చేయుచున్న కృషికి అందరు సహకరించాలన్నారు. నాటుసారా తయారిలో కేసులు నమోదు అయిన కొందరు మాధవత్ దన్ను నాయక్ తండ్రి రాముడు నాయక్ అండ్ మోటో నాయక్, నానవత్ రాజు నాయక్ తండ్రి నాగ్యా నాయక్, మాధవత్ మద్దిలేటి నాయక్ పొట్ల నాయక్, నానవత్ రమేష్ నాయక్ తండ్రి రామోజీ నాయక్‌లపై కేసులు నమోదు చేయడం జరిగిందని వీరిని త్వరలో అరెస్టు చేయడం జరుగుతుందన్నారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించిన సర్పంచ్

**పాములపాడు (రూరల్) మే 5, ప్రభాతవార్త:** పాములపాడు మండలం వేంపెంట గ్రామంలో బీసీ కాలనీ, ఎస్టీ కాలనీ ప్రజలకు తాగునీటి సమస్య ఉండడంతో బోరుకు కొత్త మోటార్‌ను బిగించి రెండు కాలనీల ప్రజలకు తాగునీటి సమస్యపరిష్కరించినట్లు వేంపెంట సర ్పంచ్ మాణిక్యమ్మ తెలిపారు. గ్రామంలోని ఎస్టీ కాలనీ, బీసీ కాలనీకి బోరు మోటార్ ద్వారా పైపులైన్ కనె క్షన్ ఇచ్చి కొళాయిలకు తాగునీరు వచ్చేవిధంగా సరఫరా చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు ఆమె తెలిపారు. తద్వారా గ్రామంలోని రెండు కాలనీ ప్రజలకు సబ్‌సెంట్‌గా నీరు అందిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు లక్ష్మికాంతరెడ్డి, రిటైర్డు టీచర్ దానమయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నంద్యాల సేవాప్రగతి లయన్స్‌క్లబ్‌కు రాష్ట్రస్థాయి అవార్డు



**నంద్యాల, మే 5, ప్రభాతవార్త ప్రతినిధి :** నంద్యాల జిల్లా కేంద్రంలోని సర్వజిన వైద్యశాలకు వచ్చే వందలాదిమంది రోగుల సహాయకులకు సేవాదృ క్పథంతో ప్రతిరోజు మధ్యాహ్నం, రాత్రి భోజనవసతి కల్పిస్తున్న నంద్యాల సేవాప్రగతి లయన్స్‌క్లబ్‌కు రాష్ట్రస్థాయిలో ఉత్తమ అవార్డులు దక్కాయి. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో ఆంధ్రప్రదేశ్ లయన్స్‌క్లబ్‌ల సమాఖ్య చైర్‌పర్సన్ డి.శ్రీశాంతి ఆధ్వర్యంలో మల్టిపుల్ డిస్ట్రిక్(316)9వ మల్టిపుల్ కనెక్షన్ అడబాల గార్డెన్స్‌లో ఈనెల 2,3, 4తేదీల్లో అట్టహాసంగా నిర్వహిం చారు. ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ప్రాంతాల నుంచి లయన్స్‌సభ్యులు, లయన్స్‌నాయకులు, అంతర్జాతీయస్థాయి నాయకులు హాజరయ్యారు. పాలకొల్లు శాసనసభ్యులు, రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి డా.నిమ్మలరామానాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న లయన్స్ క్లబ్‌సేవా కార్యక్రమాలను అభినందించారు. చివరిరోజు మల్టిపుల్ అవార్డు 2023-2024, 2024-2025 సంవత్సరాలకు ఉత్తమ సేవ క్లబ్‌లు, ఉత్తమసేవా ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులను ప్రకటించి అందజేశారు. ఇందులో లయన్ ఆఫ్‌ది మల్టిపుల్ అవార్డు 2023-202 అవార్డు అయన్ పిఎంజెఫ్ పెసలశ్రీకాంత్‌కు నంద్యాల సేవా ప్రగతి లయన్స్‌క్లబ్‌కు దక్కింది. బెస్ట్ రిలీవింగ్ దిహంగర్ ప్రొగ్రాం క్రింద ఆంధ్రప్రదేశ్ మొత్తం మీద నంద్యాల సేవా ప్రగతి లయన్స్‌క్లబ్‌ను అభినందిస్తూ అవార్డు అందజేశారు. ముఖ్య అతిథులుగా మూడవవ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ ఎండార్స్ విజయకుమార్‌రాజు, ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఎండార్స్ సుభాష్‌బాబు, ఫాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ ఎవిఆర్,ప్రసాద్, డిస్ట్రిక్ గవర్నర్ మాఘం గౌతమ్, డిస్ట్రిక్ గవర్నర్ ఎలెక్ట్ ఇల్లూరుగోపాలక్రిష్ణ, వీడిజి-1విరూపాక్ష, నంద్యాల సేవా ప్రగతి లయన్స్‌క్లబ్ అధ్యక్షులు పత్తిగిరిబాబు, నంద్యాల లయన్స్‌క్లబ్ నిజాముద్దీన్, కార్యదర్శి శిరిగిరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు టైక్స్ టైల్ కు భూమి



**ఎమ్మిగనూర్ రూరల్ మే 5 ప్రభాతవార్త :** మండల పరిధిలోని బనవాసి గ్రామ సమీపంలో జవహర్ నవోదయ విద్యాలయం ఎదురుగా మంగళవారం టైక్స్ టైల్ పార్కు నిర్మాణానికి భూమి పూజ చేయనున్నారు.అందులో భాగంగానే సోమవారం ఆదోని సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్ ఏర్పాట్లు పరిశీలించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ టైక్స్ టైల్ పార్కు నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసిందన్నారు.మంత్రి టిజి భరత్, జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి లు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొననున్నారు.వీరి వెంట ఎమ్మిగనూరు తహశీల్దారు శేషఫణి, జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నాగరాజు రావు పాలొగొన్నారు.

## పంచాయతీ స్థలాల్లో అక్రమ నిర్మాణాలను ఆపండి

**– ప్యాలకుర్తి గ్రామ ప్రజలు వినతి**

**కోడుమూరు,మే 5, ప్రభాతవార్త :** కోడుమూరు మండలం ప్యాలకుర్తి గ్రామంలో 2వ వార్డులోని కోటా వీధిలో ఉన్న పంచాయతీ స్థలాల్లో అక్రమంగా చేపట్టిన నిర్మాణాలను ఆపాలని ప్రజలు కోరుతున్నారు. ఈ మేరకు సోమవారం స్థానిక ఎంపిడివో ఏ.సి రాముడుకు వినతి పత్రం అందజేశారు. నిత్యం ప్రజలు తిరిగే ప్రదేశంలో రస్తాకు అడ్డదిడ్డంగా అడ్డుకట్ట వేయడంతో పాటు,పక్కనే టాయిలెట్స్‌ను నిర్మించుకోవడం వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ రస్తా స్థలం పక్కనే గ్రామ పెద్దమ్మగుడి కూడా ఉందని, నిత్యం గుడికి వెళ్లే వారికి ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. పంచాయతీ స్థలాలను ఎవరికీ వారు అక్రమంగా కబ్జా చేస్తే వాటి వల్ల ప్రజలుకు రస్తాలు ఇరుకుపడే పరిస్థితులు తలెత్తుతాయన్నారు. ఈ విషయంపై తాము ఇది వరకే గ్రామ పంచాయతీ పాలకవర్గంకు,కార్యదర్శి మురళీకి విన్నవించామని స్థానికులు చల్లాచంద్రావతి తెలిపారు. ఈ నిర్మాణాలను తక్షణమే ఆపాలని కోరుతూ స్థానిక ఎంపిడివో దృష్టికి తీసుకురావడం జరిగింది. ఇలాంటి వాటిపై అధికారులు వెంటనే ఉక్కుపాదం మోపి అక్రమ నిర్మాణాలను ఆపాలని కోరుతున్నారు. ఈ మేరకు స్పందించిన ఎంపిడివో ప్రజల ఇబ్బందులకు గురి చేస్తున్న అక్రమ నిర్మాణాలపై విచారణ చేసి ఆ పనులను ఆపేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

**కోడుమూరు పోలీసులకు ఫిర్యాదు :** ప్యాలకుర్తి గ్రామంలో 2వ వార్డులో పంచాయతీ స్థలాల్లో అడ్డదిడ్డంగా నిర్మించిన గోడల నిర్మాణాలను వార్డు ప్రజలు కోడుమూరు ఎస్.ఐ ఎర్రిస్వామికి ఫిర్యాదు చేశారు.ప్రజలకు ఇబ్బందులు కల్గించే వాటిపై విచారణ చేపట్టి న్యాయం చేయాలని కోరడం జరిగింది.

## ఇచ్చిన హామీని మంత్రి లోకేష్ అమలు చేయాలి

**నందికొట్కూరు,మే 5,ప్రభాతవార్త:** పేద విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెం.77ను తాము అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేస్తామని పాదయాత్రలో హామీ ఇచ్చిన మంత్రి నారా లోకేష్ వెంటనే జీవవోను రద్దు చేయాలని ఏబివిపి నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఏబివిపి నాయకులు యుగంధర్ మాట్లాడుతు జీవో నెం.77ను రద్దు చేయకుండా ఐసెట్ పరీక్ష నిర్వహిస్తే అడ్డుకుంటామని, దీనిపై ఏబివిపి ఎన్నోసార్లు ఉద్యమాలు చేసిందని, ఈ నెల 7న ఐసెట్ పరీక్ష జరగబోతుందని, ఘీవోను రద్దు చేయకుండా ఐసెట్ నిర్వహిస్తే ప్రైవేట్ కళాశాలలో ఎం.బి.ఏ. ఎం.సి.ఏ. చదవాలకునే పేద విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతుందని కావున కూటమి ప్రభుత్వం వెంటనే జీవో 77ను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏబివిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ యాటగిరి నరసింహ్మాస్వామి విగ్రహాల ప్రతిష్ట మహోత్సవం

**నంద్యాల హాస్పటల్,మే 5,ప్రభాతవార్త:** గోస్పాడు మండలం తేళ్ళపురి గ్రామంలో కొలిచే వారికి కొంగు బంగారముగా స్వయంభువుగా వెలసిన శ్రీశ్రీశ్రీ యాటగిరి నరసింహ్మాస్వామి లయ జీర్ణోద్ధరణ మరియు సంప్రోక్షణ నూతన విగ్రహా మహోత్స్వ కార్యక్రమం ఈనెల 6 నుండి 8వ తేదీ వరకు నిర్వహించబడుతుందని నిర్వాహాకులు తెలిపారు. నూతన విగ్రహాల ప్రతిష్టను వేదమూర్తులైన బ్రహ్మశ్రీ తాటిపాటి వెంకటరమణశర్మ ఆధ్వర్యంలో జరుగుతుందని మూడు రోజుల పాటు హోమములు, మమాబలి,మహాపూర్ణాహుతి, దేనుదర్శనములు, మహా మంగళహారతి, తీర్థప్రసాదాలు జరుగుతాయని కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని గ్రామ పెద్దలు తిరుపతి సుబ్బరాయుడు, కథాల శ్రీనువాసులు, కథాల వెంకటసుబ్బయ్య, పాశం వెంకటయ్య, తిరుపతి రామచంద్రుడు, తిరుమల నడిపి ననరసింహుడు, కథల బాలయ్య,ఎద్దుల ఓబులేష్ కోరారు.

## విలేకర్లకు టోపీలు పంపిణీ

**జూపాడుబంగ్లా, మే,5 ప్రభాతవార్త :** వేసవిలో ఎండల నుంచి కాపాడుకునేందుకు విలేకర్లకు టోపీలు పంపిణీ చేయడం అభినందనీయమని తహశీల్ధార్ చంద్రశేఖరనాయక్, ఎంపిడిఓ గోపిక ్రష్ణలు అన్నారు. ఆల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎంపిడిఓ కార్యలయంలో విలేకర్లకు టోపీలు పంఫిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్ధార్, ఎంపిడిఓ, అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్‌లు విలేకర్లకు టోపీలు అందజేశారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి ఎల్లవేళల అందుబాటులో ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్లూఎస్ ఇంజనీర్ నాగేంద్రబాబు, వెలుగు ఏపిఎం అంబమ్మ, హౌసింగ్ ఏఈ జ్యోతి, విలేకర్లు గోవర్ధన్, నాగభూషణం, నజీర్, రామక ్రష్ణ, నాగేశ్వరరావు, శేఖర్,సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీలో మ్యాథ్స్,ఫిజిక్స్,కంపూటర్ సైన్స్ అభ్యర్థులకు ఎస్‌ఏ పోష్టుకు అర్హత కల్పించాలి

**ఆలూరు,మే 5,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల నియామకానికై మెగా డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిందని అందులో డిగ్రీలో బిఎస్సీ(సిఎస్) మ్యాథ్స్,పిజిక్స్,కంప్యూటర్ సైన్స్ చేసిన అభ్యర్థులకు కూడా ఎస్ఏ(ఫిజికల్ సైన్స్)అర్హత కల్పించాలని డివైఎఫ్ నాయకులు శాకీర్, మైన డిమాండ్ చేశారు. ఎస్ఏ (ఫిజికల్ సైన్స్) విద్యార్థతకు సంభందించి బిఈడి(ఫిజికల్ సైన్స్) చేసిన అభకర్థులు డిగ్రీఆలో రెండు ఆప్షనల్ సబ్జెక్ట్సు ఫిజిక్స్,కెమిస్ట్రీ ఉంటే ఎస్ఏ పోష్టుకు అర్హులని,.బిసిఏ (బ్యాచిలర్ ఆఫ్‌కంప్యూటర్స్ అప్లికేషన్)చేసిన వారు ఇంటర్‌లో ఫిజిక్స్,కెమిస్ట్రీ ఉంటే ఎస్ఏ పోష్టుకు అర్హులు అని వారు తెలిపారు. బిసిఏ గ్రూపు చేసిన వారికి మ్యాథ్స్,ఫిజిక్స్ ఉఉండదు, కానీ వారు ఈ పోష్టుకు అర్హులన్నారు. కాని వీరికి ఎందుకు అర్మత కల్పించలేదో తెలియదని, కావున ప్రభుత్వం డిగ్రీలో ఈ కోర్సులు చేసిన వారికి అర్హత కల్పించాలని డిప్యూటి తహాసిల్దార్ విజయ్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. డివైఎఫ్ఐ మండల ఉపాధ్యాక్షుడు గోవర్ధన్, సూరి పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలో ఫ్రీ సీటు కొరకు అడ్మిషన్లు


**నందికొట్కూరు,మే 5,ప్రభాతవార్త:** ఆర్‌టిఈ12 (1)సి యాక్ట్ ప్రకారం ప్రైవేట్ పాఠశాలలలో ఒకటవ తరగతిలో ఫ్రీ అడ్మిషన్ల కొరకు నందికొట్కూరు, పగిడ్యాల మండలాల ప్రజలు తమ పిల్లలను చేర్చేందుకు ఆన్లలైన్లో వారి స్థానిక మండలాల్లో అప్లై చేసుకోవాలని ఎం.ఇ.ఓ. సుబాన్, మురళీమోహాన్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15వ తేదీలోపు చేసుకోవాలని వారు తెలిపారు.

## ఐ టి ఐ ప్రవేశాలకు అన్‌లైన్‌లో ధరకాస్తులు

**కర్నూలు విద్య, మే 5, ప్రభాతవార్త:** 2025-26 విద్యాసంవత ్సరానికి జిల్లాలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఐ టి ఐ ల యందు ప్రవేశాలకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది అసక్తిగల విద్యార్థిని విదా ్యర్థులు అన్‌లైన్ ద్వారా వెబ్‌సైట్ ఐటిఐయాప్ జిఓవి.ఇన్ నందు ధరఖాస్తు చేసుకోవచ్చుని పదవతరగతి పాస్ అయిన అభ్యర్థులు మరియు ఇంటర్, డిగ్రీ పాస్/ఫెయిల్ అయిన అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోవడానికి అఖరు తేది 24-05-2025. మహిళా అభ్యర్థులకు ప్రతిట్రేడ్ నందు 33 శాతం రిజర్వేషన్ కలదు. పూర్తి వివరాలకు తమ సమీప ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఐటిఐల యందు సంప్రదించగలరు. విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా రాష్ట్ర జనరల్ సెక్రెటరీ శ్రీదామోదర్ చౌదర్, జిల్లా అసోసియేషన్ ప్రసిడెంట్ ఆదినారాయణ సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు.

## ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయవద్దు

**–నగరపాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు**



**కర్నూలు మున్సిపల్, మే 5, ప్రభాతవార్త:** ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయవద్దని నగరపాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు అధికారులను అదేశించారు. సోమవారం నగర పాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 8 ఆర్జీలు వచ్చాయి. ఆర్జీదారుల సమస్యలను అడిగి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను అదేశించారు. వచ్చిన ఆర్జీల్లో కొన్ని 40వ వార్డు సుబ్బరావు కాలనీ నందు డ్రైనేజీ కాల్వ లేక ఇబ్బంది పడుతున్నామని స్థానికులు పి కృష్ణ, ఖాజా, అమీర్ బాషా తదితరులు విన్నవించారు. తమ అర్హతలు పరిశీలించి టిడ్కో నందు ఇళ్లు కేటాయించాలని ఆర్జీదారులు బి రాజేశ్వరీ, ఎస్ లక్ష్మికాంతమ్మ, బి యశోద తదితరులు కోరారు. ఈకార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్యాధికారి డా.విశ్వేశ్వర్‌రెడ్డి, ఎస ఈ రాజశేఖర్, సిటి ప్లానర్ ప్రదిప్‌కుమార్, ఆర్వో జునైద్, ఎంఈలు శేషసాయి, సత్యనారాయణ, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ఎన్‌జిఓ స్టేట్ ప్రసిడెంట్ దస్తగిరిరెడ్డికి ఏపీఎంసిఏ సభ్యుల వినతి

**ఆళ్లగడ్డ, మే 5, ప్రభాతవార్త:**
ఏపీ ఎన్‌జివోస్ స్టేట్ ప్రసిడెంట్ దస్తగిరిరెడ్డి, ఆళ్లగడ్డ తాలూక ప్రసిడెంట్ నాగార్జునరెడ్డిలను ఏపీఎంసిఏ సభ్యులు సోమవారం కలిసి తమకు మద్దతు కోసం వినతిపత్రం సమర్పించారు. అందకు వారు స్పందించి మీకు ఖచ్చితంగా సపోర్టు చేస్తామని మీ తరుపున మేం సిఎఫ్‌డబ్ల్యుఎఫ్ అఫీసులో మాట్లాడుతామని అలాగే స్టేట్ అసోసియేషన్‌కు తెలియజేస్తామని హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో సిహెచ్ఓ, ఏపీఎంఎసిఏ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆశోక్, సాయి ప్రణిత్, మణిషా, పద్మజ, జ్యోతి, సల్మా, బ్రహ్మా, తేజ, విమల తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎస్ఎంఈలతో అభివృద్ధి

: ఓర్వకల్లు గుట్టపాడు ఎంఎస్ఎంఈ ప్రారంభోత్సవం
: విజన్ ఉంటేనే అభివృద్ధి : పరిశ్రమల మంత్రి టీజీ భరత్




**కర్నూలు, మే 05, ప్రభాతవార్త :** రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 20 లక్షల ఉద్యోగాలు యువతకు కల్పిస్తామని పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. సోమవారం ఓర్వకల్లు మండలం గుట్టపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన ఎమ్ఎస్ఎమ్ఈ పార్క్ ను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న 175 నియోజకవర్గాలలో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేయడం అనే గొప్ప ఆలోచన దేశంలో ఎవరికి రాలేదని కేవలం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు వచ్చిందని దాన్ని కార్య రూపంలో పెడుతున్నామని మంత్రి తెలిపారు.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో విజన్ 2020 గురించి ముఖ్యమంత్రి మాట్లాడినప్పుడు అందరు అపహాస్యం చేశారని, ఆ విజన్ ఇప్పుడు హైదరాబాద్ ను చాలా అభివృద్ధి చేసిందని కావున విజన్ ఉంటేనే అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఓర్వకల్లులో పైలట్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తున్నామని దానికి ఖర్చు ఎక్కువగా ఉన్నప్పటికీ త్వరగా మంచి సంపాదన ఉంటుందని కావున పైలట్ కోర్సులు చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ పార్కుకు అవసరమైన దూపాడు బేతంచెర్ల రైల్వే స్లైడింగ్ కి అనుమతులు వస్తున్నాయని తెలిపారు. అనంతపురం కర్నూలు ఇండస్ట్రియల్ జోన్ చేస్తున్నామని తెలిపారు. ఈ ఇండస్ట్రియల్ హబ్ కోసం ఏర్పాటు చేస్తున్న నీటి సౌకర్యం పనులు 90 పూర్తయ్యాయని మంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం పనిచేసే ప్రభుత్వం అని పరిశ్రమల స్థాపన కు 9 లక్షల కోట్ల రూపాయలు క్యాబినెట్ ఆమోదించిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఈ పార్క్ ఉండాలనేది ప్రభుత్వ లక్ష్యమన్నారు... చిన్న తరహా పరిశ్రమల పార్కులు, స్టార్ట్ అప్ లు ఆ విధంగా ఎవరైతే ఎంఎస్ఎంఈ లుగా మారాలను కుంటున్నారో వారందరికీ ఒక అవకాశం కల్పించేందుకు గాను 7 నియోజకవర్గాలలో భూమిని గుర్తించడం జరిగిందన్నారు.. ఈరోజు మొట్టమొదటిగా జిల్లాలో ఉన్నటువంటి 7 నియోజకవర్గాలకు గాను పాణ్యం నియోజకవర్గంలోని ఓర్వకల్లు మండలంలోని గుట్టపాడు గ్రామంలో ఎమ్ఎస్ఎమ్ఈ పార్క్ ను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ఈ ఎమ్ఎస్ఎమ్ఈ పార్క్ 69 ప్లాట్స్ తో ప్రారంభించుకుంటున్నామన్నారు.. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా భావించి మన రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారన్నారు.. 2014 సంవత్సరంలో మన ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఓర్వకల్లు మండలాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు గారు ఇండస్ట్రియల్ హబ్ గా చేశారన్నారు. కార్యక్రమంలో టిటిడి బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కర్నూల్ ఆర్ డి ఓ సందీప్ కుమార్, ఏపిఐఐసి జోనల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, పరిశ్రమల శాఖ జిఎం అరుణ కుమారి, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు స్వయం ఉపాధితో రాణించాలి - బీసీ ఇందిరారెడ్డి



**బనగానపల్లె, మే5, ప్రభాతవార్త:** పేదింటి మహిళలు స్వయం ఉపాధితో రాణించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి బీసీ ఇందిరారెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎంపిడివో కార్యాలయంలో ప్రభుత్వం తీసుకువచ్చిన మహిళ ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకువచ్చిన కుట్టుశిక్షణ కేంద్రం పేద మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా నిలబడటానికి ఎంతో ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పేదింటి మహిళల స్వయం ఉపాధి కోసం ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించబడిందని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వంద రోజుల శిక్షణ అనంతరం మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ కూడా అందజేయడం జరుగుతుందని మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. అదే సమయంలో ఉచిత కుట్టుమిషన్ శిక్షణ పొందే మహిళలు వంద రోజుల శిక్షణలో క్రమ తప్పకుండా ప్రతి రోజు పాల్గొంటే వ్యక్తిగతంగా తానే ఒక బహుమతి అందజేస్తానని ఆమె ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో బి.వి.రమణ, మహిళలు, ఎంపిడివో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విచారణ జరిపి చట్టపరిధిలో న్యాయం చేస్తాం

– జిల్లాఎస్పి అధిరాజ్‌రాణాసింగ్



**నంద్యాల, మే 5, ప్రభాతవార్త ప్రతినిధి**

నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్దగల జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్‌పి అధిరాజ్‌రాణాసింగ్ ప్రజాసమస్యల పరిష్కారవేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజాఫిర్యాదుల పరిష్కారవేదిక కార్యక్రమంనకు వచ్చి ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్టపరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలని, ఫిర్యాదులను మళ్లీ పునరావృతం కాకుండ చూడాలన్నారు. నిర్ణీత గడువులోగా ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని, చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి

: పి.జి.ఆర్.ఎస్ వచ్చిన అర్జీలను గడువు లోపు పరిష్కారం అయ్యేటట్టు చర్యలు తీసుకోండి.
: అర్జీలను నాణ్యతగా పరిష్కరించండి. ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్



**ఆదోని,మే 05 ప్రభాతవార్త :** పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను ఏ ఒక్క అధికారి నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి అర్జిదారులను సంతృప్తిపరిచేలా చూడాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నందు పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం పిజిఆర్ఎస్ లో సబ్ కలెక్టర్ పాల్గొని డివిజన్లోని ఆయా మండలాల నుంచి వచ్చిన ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. మండలంలోని ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను తెలియజేస్తూ గడువు లోపు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బియాండ్ ఎస్ ఎల్ ఏ లోకి వెళ్లకుండా చూడాలన్నారు. మండలాల నుంచి వచ్చిన సమస్యలు కొన్ని. : 1. ఆదోని పట్టణం శివ శంకర నగర్ కాలనీ నందు వీధిలైట్లు, డ్రైనేజీ సదుపాయాలు కల్పించాలని కాలనీవాసులైన సరోజ, భారతి, హసీనా భాను, అర్జీ సమర్పించుకున్నారు. 2. ఆదోని పట్టణానికి చెందిన మధుసూధనకు సంబంధించి మండగిరి గ్రామ పంచాయతీ నందు సర్వేనెంబర్ 32 నందు 2.37 ఎకరాల భూమి ఉండగా ప్రస్తుతం సదరు భూమి ఆన్లైన్ నందు నమోదు కాలేదు, మరియు సర్వే నంబర్ 30 నందు 2.48 ఎకరాల భూమి ఉండగా ప్రస్తుతం సదరు భూమి ఆన్లైన్ నందు 2.40 ఉన్నది. దయతో విచారణ చేసి సదరు భూమి సమస్యలను పరిష్కరించి, ఆన్లైన్ నందు నమోదు చేయవలసినదిగా అర్జీ సమర్పించుకున్నారు. 3. గోనెగండ్ల మండల కేంద్రానికి జి.రాజుకు సంబంధించి సర్వేనెంబర్ 440/2 ఏ నందు 6.50 ఎకరాల భూమి మరియు 440/2 బి నందు 4.20 ఎకరాల భూమి ఉండగా ప్రస్తుతం సదరు భూమికి సంబంధించి సర్వే చేసి హద్దులు చూపవలసినదిగా అర్జీ సమర్పించుకున్నారు. 4. ఆదోని పట్టణంలోని బాలాజీ ఎస్టేట్, ఆదర్శ ఎస్టేట్, షకీలా ఎస్టేట్ నందు మౌలిక సదుపాలైన రోడ్డు, తాగునీరు, డ్రైనేజీ సదుపాయాలు లేనందున ఇబ్బంది పడుచున్నాను, వర్షాకాలం సమయంలో చాలా ఎక్కువగా సమస్య ఉంటుంది దయతో మా యొక్క కాలనీ సమస్యలను పరిష్కరించాలని కాలనీవాసులు అర్జీ సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ సర్వాయర్స్ శ్రీనివాసరాజు, వేణు సూర్య, డిఎల్డిఓ రమణ రెడ్డి, ఇరిగేషన్ డిప్యూటీ ఇంజనీర్ షఫీ ఉల్లా, ఆర్డబ్ల్యూఎస్ ఈ.ఈ పద్మజ, ఆర్టీసీ డిపో మేనేజర్ మహ్మద్ రఫీ, డిప్యూటీ డిఎంహెచ్వో సత్యవతి, డిప్యూటీ డీఈవో వెంకట రమణ రెడ్డి, ఉప తహశీల్దారు వలి భాష తదితరులు పాల్గొన్నారు.

## గడ్డంనాగరాజ్ మృతి బాధాకరం

-ఎంఎల్ఏ విరూపాక్షి



**ఆలూరు రూరల్, మే 5, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన ఆలూరుకు చెందిన గడ్డంనాగరాజ్ మృతి బాధాకరమని ఎంఎల్ఏ విరూపాక్షి అన్నారు. ఆదివారం గడ్డంనాగరాజ్ అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న ఎంఎల్ఏ సోమవారం గ్రామానికి చేరుకుని మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢసానుభూతిని తెలియజేశారు. ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. నివాళులర్పించిన వారిలో మండల కన్వీనర్ మల్లికార్జున, మాజీ ఎంపిటిసి భాస్కర్, వరుణ్, వైకాపా నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.


## శ్రీశైల మల్లన్న హుండికే కన్నం

: నలుగురిని అదుపులోకి తీసుకోని కోర్టుకు తరలింపు

**శ్రీశైలంప్రాజెక్టు,మే05,ప్రభాతవార్త**

శ్రీశైలం మల్లన్న గర్భగుడి ముందుబాగంలోగల హుండికే కన్నం వేసిన ఘనులు ఎట్టకేలకు నలుగురు వ్యక్తులు కటకటాలా పాలైయ్యారు.వీరు క్లాత్ హుండిని కోసి రూ.10,150/-లను దోంగిలించినట్లు శ్రీశైలం ఒకటవ పట్టణ సిఐ ప్రసాదరావు తెలిపారు.డబ్బు దొంగిలించినారని చీఫ్ సేక్యూర్యుటి అధికారి యం.మల్లికార్జున పిర్యాదు మేరకు కేసు నమొదు చేయడం జరిగిందని చెప్పారు.సిసి కేమేరాల ఆదారంగా ముద్దాయిలను గుర్తించడం జరిగిందని వివరించారు.దొంగిలించిన వారిలో తెలంగాణా రాష్ట్రం వనపర్తి జిల్లా వీపనగండ్ల మండలం కల్వారాల గ్రామంకు చెందిన సంగనమెని రమేష్,అనంతపురం జిల్లా ఉరవకొండ టౌన్ కనేకల్‌రోడ్ డ్రైవర్స్‌కాలనికి చెందిన కె.లక్ష్మి,మరో ఇద్దరు మైనర్ బాలురు తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలంకు చెందిన వారిని అదుపులోకి తీసుకోని కేసు నమొదు చేసి కోర్టుకు తరలించినట్లు చెప్పారు.

## ఆస్థి కోసం మేనత్తపై మేనల్లుడు కత్తితో దాడి



**నంద్యాల, మే 5,ప్రభాతవార్తప్రతినిధి**

నంద్యాల పట్టణంలోని నూనెపల్లె రైల్వేస్టేషన్‌కు వెళ్ల రస్తాలో పట్టపగలు మహిళపై కొబ్బరి బొండాలు నరుకు కత్తితో మేనల్లుడు మేనత్తపై దాడి చేసిన సంఘటన సోమవారము మధ్యాహ్నము చోటు చేసుకుంది.పూర్తి వివరాలోకి వెల్లితే నంద్యాల పట్టణంలోని నూనెపల్లె రైల్వేస్టేషన్ నుండి షేక్ రహిమున్నీబీ మోటారు బైకుపై వెల్లుతుండగాఅక్కడే ఉన్న అమే మేనల్లుడు అబ్దుల్ రహీమాన్ అనే వ్యక్తి బైకును అపి కొబ్బరి బోండాలు నరుకు కత్తితో దాడి చేసి పరార్ అయ్యాడు. అమెను అక్కడున్నవారు హుటా హుటిన నంద్యాల ప్రభుత్వం అసుపత్రికి తరలించారు. అస్థి కోసమే ఈ దాడి చేశాడని అమె అసుపత్రి వాగూ మ్లము ఇచ్చారు

## కంబదహాల్‌లో నీటి సరఫరాలో వివక్ష తగదు..!

- మూడు నెలలుగా ఎస్‌సి కాలనీకి నీరు వదలడం లేదు
- తమ నీళ్లను దౌర్జన్యంగా తీసుకెళ్తున్నారు
- న్యాయం చేయాలని తహశీల్దార్‌ను ఆశ్రయించిన గ్రామస్తులు



**పెద్దకడుబూరు,మే 5,ప్రభాతవార్త**

మండల పరిధిలో కంబదహాల్ గ్రామంలో నీటి సరఫరాలో వివక్ష చూపిస్తున్నారని ఎస్‌సి కాలనీకి 3నెలలుగా మంచినీరు వదలడం లేదని తమకు వచ్చే నీళ్లను కూడా దౌర్జన్యంగా బిసి కాలనీకి తీసుకెళ్తున్నారని తమకు న్యాయం చేయాలని గ్రామస్తులు మండల తహశీల్దార్‌ను ఆశ్రయించారు. సోమవారం పెద్దకడుబూరులో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో గ్రామస్తులు జయరాజు, తోమస్, ధనుంజయ, ఆనంద్,ఆనంద్ రాజు,ప్రసంగి,దేవదానం, సామేలు,అబ్రహం, బుజ్జమ్మ, జాకోబు తదితరులు తహశీల్దార్ గీతా ప్రియదర్శినికి ఫిర్యాదు చేశారు. గ్రామంలో రెండు మంచినీటి ఓవర్‌హెడ్ ట్యాంకులు ఉన్నా తమకు నీటిసమస్య తీవ్రంగా ఉందని తమకు వచ్చే నీరు వదిలితే చాలని అలాకాకుండ తమకు వచ్చేనీటిని కూడా అక్రమంగా దౌర్జన్యంగా ఎస్‌సి కాలనీకి రాకుండ కొంతమంది బిసి కాలనీకి తీసుకెళ్తున్నారన్నారు. దాదాపు 150కుటుంబాలు ఎస్‌సి కాలనీలో నివాసముంటున్నామని తాగడానికి బిందెడు నీరు కూడా దొరకకపోవడంతో దూర ప్రాంతాలకు వెళ్లి నీరు తెచ్చుకుంటున్నామని కొంతమంది డబ్బులు పెట్టి కొనుక్కుంటున్నారని వాపోయారు. ఈ విషయమై పలుమార్లు పంచాయతీ సెక్రటరీకి చెప్పినా పట్టించుకోవడం లేదని తమ ఇబ్బందులకు దృష్టిలో ఉంచుకుని తహశీల్దార్, ఎంపిడిఓలు స్పందించి తమకు మంచినీటి సమస్యను పరిష్కరించాలని వారు విన్నవించారు. గ్రామంలో సరఫరా అయ్యే నీటిని పైప్‌లైన్‌లకు ప్రత్యేక వాల్ ఏర్పాటు చేసి తమకు కాలనీకి నీరు అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. నీటి సమస్యను పరిష్కరించకోతే కాలనీ మొత్తం ఎంపిడిఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని కాలనీవాసులు హెచ్చరించారు. తక్షణమే తమ గ్రామానికి మండల స్థాయి అధికారులు వచ్చి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.

## విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థినిని అభినందించిన మంత్రి

**బనగానపల్లెరూరల్, మే5, ప్రభాతవార్త:** జాతీయస్థాయి టార్గెట్‌బాల్ పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచిన నెహ్రూ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ విద్యార్థిని షేక్ సుహానాను రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. జాతీయస్థాయి పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టును మొదటిస్థానంలో నిలిపిన షేక్ సుహానాను సోమవారం మంత్రి తన ఛాంబర్‌లో ప్రత్యేకంగా అభినందించారు. గత నెల 25వ నుండి 29వ తేది వరకు ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రాలో జరిగిన జాతీయస్థాయి టార్గెట్ పోటీల్లో విద్యార్థిని షేక్ సుహానాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించడం ఈ జాతీయస్థాయిలో పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టు తొలిస్థానంలో విజేతగా నిలవడం మనందరికి గర్వకారణమని మంత్రి తెలిపారు. బనగానపల్లె విద్యార్థిని రాష్ట్ర జట్టులో స్థానం సంపాదించి రాష్ట్ర జట్టు తరుపున ఆడి జాతీయస్థాయిలో బనగానపల్లె నియోజకవర్గానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావడం అభినందించదగ్గ విషయమన్నారు. ఇందుకు ప్రోత్సహించిన ఆమె తల్లిదండ్రులు, నెహ్రూ హైస్కూల్ యాజమాన్యానికి, వ్యాయామ ఉపాధ్యాయులకు మంత్రి అభినందనలు తెలిపారు. క్రీడల అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం ఉంటుందని మంత్రి తెలిపారు. తమ పాఠశాల విద్యార్థినిని జాతీయస్థాయి టార్గెట్ పోటీల్లో ప్రతిభ కనబరచడం సంతోషంగా ఉందని కరస్పాండెంట్ కోడూరు హరినాథరెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ కోడూరు కమల్‌తేజారెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ కోడూరు రవితేజారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థినిని అభినందించారు.



## చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

-డిఎస్పీ రామాంజినాయక్



**పాములపాడు (రూరల్), మే 5, ప్రభాతవార్తః**

చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ఆత్మకూరు డిఎస్పీ రామాంజినాయక్ అన్నారు. పాములపాడు మండలం ఇస్కాల గ్రామంలో సోమవారం రాత్రి గ్రామ సభ నిర్వహించి ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత రహదారి సూత్రాలను పాటించాలని, హెల్మెట్ ధరించాలని, మద్యం తాగి వాహనాలు నడపరాదని, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్‌చేయరాదని ఖచ్చితంగా లైసెన్ కలిగి ఉండాలని సూచనలు చేశారు. ఆన్‌లైన్ గేమ్స్, ఓటిపిల గురించి అడిగినా వ్యక్తిగత వివరాలు ఫోన్‌చేసి అడిగినా ఏవ్వరికి చెప్పరాదని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాల్లో బాల్య వివాహాలు చేయరాదని మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. రైతులు తమ పొలాలకు పురుగులమందులు వాడే సమయంలో జాగ్రత్తలు పాటించాలని ఇటీవల కాలంలో రైతుల కుటుంబాలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని బలవర్మణాలు చేసుకోరాదని తెలిపారు. చిన్నపిల్లలు సెల్‌ఫోన్ వినియోగం పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలన్నారు. వేసవి కాలం సెలవులు కాబట్టి పిల్లలను ఈతలకు బావుల వద్దకు పంపకుండా తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు రూరల్ సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి, పాములపాడు ఎస్ఐ సురేష్‌బాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దంపతులు



**బనగానపల్లె, మే5, ప్రభాతవార్త:** కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామిని బనగానపల్లె నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆయన సతీమణి కాటసాని జయమ్మలు సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలు, రైతులందరూ సుఖసంతోషాలతో ఉండాలని కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు తెలిపారు.

## నగరంలో ప్రధాన మురుగుకాల్వల్లో పూడికతీత పనులు

-నగర పాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు



**కర్నూలు మున్సిపల్, మే 5, ప్రభాతవార్తః** నగరవ్యాప్తంగా ప్రధాన మురుగు కాల్వల్లో పూడికతీత పనులు ప్రారంభించినట్లు నగరపాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజారోగ్యపరిరక్షణే ధ్యేయంగా రూ.1.06 కోట్లతో 150కి ప్రత్యేక సిబ్బందితో 52 వార్డుల్లో పూడికతీత పనులు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. ఇప్పటికే పాతబస్తీలో పూడికతీత పనులు పూర్తి అయ్యాయని త్వరితగతిన పూడికతీత పనులు పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ వెల్లడించారు.

## భూములపై కన్నేసిన బడా కంపెనీలు..: లబ్బి



**మిడుతూరు మే 5 ప్రభాతవార్త:** ఖనిజ నిక్షేపాలు ఉన్న ఎంతో విలువైన భూములపై బడా కంపెనీలు కన్ను వేశాయని ప్రజలకు మాత్రమే ఈ భూములపై హక్కు ఉందని మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నేను నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నప్పుడు పైపాలెం పరిధిలో ఏపీఐఐసీ కింద 4000 ఎకరాల భూములను సర్వే చేశామన్నారు. కానీ ఇప్పుడు ఆపొలాలలో సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేయడం జరిగిందని ఇప్పటికే సోలార్ కొరకు దాదాపు 1200 ఎకరాలు ప్రభుత్వం కేటాయించిందన్నారు. మిగిలిన భూమి ఎంతో విలువైనదని బడా కంపెనీల పాలు కాకుండా ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకోవాలని ఆయన అన్నారు. అంతేకాకుండా మిడుతూరు మండల పరిధిలోని కలవందలపాడు గ్రామ చెరువులను మనమత్తులు చేపట్టి కట్ట పటిష్టం చేస్తే ఆ చెరువులో దాదాపు 1 టీఎంసీ సాగునీరు నిల్వచేసే అవకాశం ఉందన్నారు. చెరువుకు అతి సమీపంలో హంద్రీనీవా కాలువ ఉందని ఆ కాలువ ద్వారా నీటిని చెరువులోకి తరలిస్తే మిడుతూరు మండలంలోని కడుమూరు, పై పాలెం, మిడుతూరు, చెరుకు చెర్ల ,బైరాపురం ,తిమ్మాపురం గ్రామాల పరిధిలోని పొలాలకు అదేవిధంగా జలకనూరు పరిధిలోని మద్దిగుండం చెరువు కు మీరు నిలువచేసే అవకాశం ఉందన్నారు. దీనిపై ప్రభుత్వం వెంటనే దృష్టి పెట్టి పరిశీలిస్తే మండలంలో దాదాపు 20 గ్రామాల పరిధిలోని పొలాలకు సాగునీరు అందుతుందని అంతేకాకుండా కలవందలపాడు చెరువు పటిష్టతకు భూ సేకరణ అవసరం ఉండదని ఆయన అన్నారు. అధికంగా నిధులు ఖర్చు పెట్టకుండా చెరువుకు తరలించిన నీటిని పొలాలకు సరఫరా చేసే అవకాశం ఉందని,ప్రభుత్వం వెంటనే దృష్టి పెట్టి పరిష్కరించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుల దృష్టికి రైతులతో కలిసి తీసుకెళ్లనున్నట్లు లబ్బి చెప్పారు. ఈ పోరాటం యువత కోసం, రైతుల కోసమేనని, అనవసరంగా బడా కంపెనీలకు భూములను కేటాయిస్తే సహించేది లేదని లబ్బి హెచ్చరించారు.

## 11న స్వాతి వేడుకలు



**బనగానపల్లె, మే5, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణ శివార్లలోని రవ్వల కొండలో వెలసిన శ్రీశ్రీశ్రీ చెంచులక్ష్మి సమేత పావన నరసింహస్వామి దేవస్థానం నందు ఈనెల 11వ తేది ఆదివారం రోజు స్వాతి వేడుకలు జరుగునని దేవస్థాన వ్యవస్థాపక అధ్యక్షులు, ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు, నిర్మాణ కర్త, విశ్వహిందూ పరిషత్ ప్రచారకులు మరియు ప్రధాన అర్చకులు బాలిశెట్టి పావన నరసింహమూర్తి విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా పావన నరసింహమూర్తి మాట్లాడుతూ స్వాతి వేడుక రోజున ఉదయమే తులసి దళాలతో అర్చనలు, కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు మరియు పంచామృతాలతో అభిషేకాలు జరుగునని తెలియజేశారు. ఈ దేవస్థానం నందు ఆళ్లగడ్డ మండలంలోని అహోబిలం నందు యోగానంద దగ్గర నవనరసింహ నవగ్రహాలు, కాశినాయన ప్రతిష్ఠ చేశారు. అలాగే మన దేవుడి స్థానంలో మనం ప్రతిష్ఠ చేశామన్నారు. హైదరాబాద్ దగ్గర చిలుకూరు బాలాజీలాగా ఇక్కడ కూడా దక్షిణలు, హుండీలు ఉండవని ఆయన తెలియజేశారు. ఈ నవనరసింహులు, నవగ్రహాలు కలిసి ఉండడం వల్ల అహోబిలానికి పోనివారు ఇక్కడ నవగ్రహాల తిరిగినచో మంచిదని ఆయన తెలియజేశారు.